నవతెలంగాణ
నల్లగొండ
1
గురువారం | మే23 , 2024 | www.navatelangana.com

హైదరాబాద్ ప్రయాణికులకు శుభవార్త నార్కట్‌పల్లిలో రిక్వెస్ట్‌స్టాప్ ఏర్పాటు

● ఆర్‌ఎం శ్రీదేవి

నవ తెలంగాణ- నార్కట్ పల్లి



నార్కట్ పల్లి నుండి హైదరాబాద్ ప్రయాణించే ప్రయాణికులకు నార్కట్ పల్లి పట్టణంలో రిక్వెస్ట్ స్టాప్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రయాణికులకు శుభవార్తను ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ఎం. శ్రీదేవి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రయాణికుల కోరిక మేరకు నార్కట్ పల్లి ప్రాంత ప్రజలకు ముఖ్యంగా కామినేని హాస్పిటల్ వచ్చి పోయే వారికి సదుపాయంగా ఉండే ఉద్దేశంతో నార్కట్ పల్లి బైపాస్ ఫ్లైఓవర్ బ్రిడ్జి పక్కన గల ప్రదేశంలో మిర్యాలగూడ నుండి , నల్లగొండ నాన్ స్టాప్ లు ముఖ్యంగా టిమ్ము డ్రైవర్స్ ఆపరేట్ చేసే బస్సులు తప్పకుండా ఈస్టేజిలో ఆపనున్నట్టు తెలిపారు. బస్ చార్జీ నల్లగొండ నుంచి తీసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు.ఈ సదా అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఇండియా కూటమి కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలి

నవతెలంగాణ -వేములపల్లి



ఇండియా కూటమి వరంగల్ ఖమ్మం నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న కు పట్టభద్రులు అత్యధికంగా ఓట్లు వేసి గెలిపించాలని వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధన శశిధర్ రెడ్డి అన్నారు .బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మూడు జిల్లాల పట్టబద్రులు తమ సమస్యలు పరిష్కారం కావాలంటే ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు రోండి శ్రీనివాస్, మండల నాయకులు పాల్వాయి రామ్ రెడ్డి , కోడిరెక్క వెంకన్న ,వడ్డగాని సైదులు ,పొదిలి వెంకన్న ,బుర్రి శ్రీనివాసరెడ్డి ,కృష్ణ ,తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎడ్ సెట్ పరీక్ష

- రెండు విడతలుగా ప్రవేశ పరీక్ష
- 33879 మంది దరఖాస్తు
- సర్వం సిద్ధం..కన్వీనర్ ఆచార్య తాళ్ల మృణాళిని

నవతెలంగాణ- నార్కట్‌పల్లి



రెండు సంవత్సరాల బీఈడీ ప్రవేశానికి గాను నిర్వహించే తెలంగాణ ఎడ్ సెట్ 2024 నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు కన్వీనర్ ఆచార్య తాళ్ల మృణాళిని తెలిపారు.

రెండు విడతలుగా...

నేడు జరగనున్న ఎడ్ సెట్ 2024 ప్రవేశ పరీక్ష ను రెండు విడతలుగా నిర్వహించనున్నారు. ఈ పరీక్షకు 33879 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. మొదటి సెషన్ పరీక్ష ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, రెండవ సెషన్ పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల వరకు నిర్వహించనున్నారు. మొదటి సెషన్‌లో 16,929 మంది, రెండవ సెషన్‌లో 16,950 మంది అభ్యర్థులకు పరీక్ష నిర్వహించనున్నారు. తెలంగాణ వ్యాప్తంగా 79 పరీక్ష కేంద్రాల్లో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కర్నూలు, విజయవాడ నగరాల్లో సైతం పరీక్ష నిర్వహించనున్నారు. తెలంగాణ ఎడ్సెట్ కు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు https://edcet.tsche.ac.in వెబ్ సైట్ ద్వారా హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవచ్చు అన్నారు . అభ్యర్థులు తమ పరీక్షా కేంద్రాల సమాచారాన్ని సవివరంగా తెలుసుకొని 90 నిమిషాల ముందు చేరుకోవాలని తెలిపారు. మొదటి విడత పరీక్షకు హాజరు కావాల్సిన అభ్యర్థులు ఉదయం 8:30 గంటల వరకు, రెండవ విడత అభ్యర్థులు మధ్యాహ్నం 12:30 వరకు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. సమయ నిబంధన ఉన్న కారణంగా ఉదయం పరీక్ష కేంద్రాలకు 10 గంటల తర్వాత, మధ్యాహ్నం 2గంటల తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోరని తెలిపారు.

సర్వం సిద్ధం




నేడు తెలుగు రాష్ట్రాల్లో జరగనున్న రెండు సంవత్సరాల బీఈడీ ప్రవేశానికి గాను నిర్వహించే తెలంగాణ ఎడ్ సెట్ 2024 కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కన్వీనర్ ఆచార్య తాళ్ల మృణాళిని పేర్కొన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని పరీక్షా కేంద్రాలలో. అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని నిర్వాహకులకు సూచించినట్లు తెలిపారు. నేడు జరిగే ప్రవేశ పరీక్ష ను ఉస్మానియా యూనివర్సిటీలో ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించి రెండవసారి ఎడ్ సెట్ నిర్వహిస్తున్నట్లు చైర్మెన్ ఆచార్య గోపాల్ రెడ్డి తెలిపారు. పలు దఫాలు వివిధ అధికారులతో సమావేశాలు నిర్వహించి సజావుగా సాగేందుకు తగు సూచనలు చేసినట్లు తెలిపారు

స్వాతంత్ర్య సమరయోధులు ,సీపీఐ(ఎం) సీనియర్ నేత పెన్నా అనంతరామ శర్మమృతి

నవతెలంగాణ- నల్లగొండ టౌన్



ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, సీపీఐ(ఎం) సీనియర్ నేత పెన్నా అనంతరామశర్మ (90) మరణించారు.. నల్గొండలోని రామగిరిలోని ఆయన స్వగృహంలో బుధవారం రాత్రి 9గంటలకు కన్నుమూశారు. కట్టంగూరు మండలం పిట్టంపల్లిలో జన్మించిన అనంతరామ శర్మ చిన్నప్పటినుంచి ప్రగతిశీలభావాలతో పెరిగారు. ఆనాటి స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొంటూ తర్వాత కమ్యూనిస్టు ఉద్యమం వైపు మళ్లారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలోనూ కీలక పాత్ర పోషించారు. నల్గొండలోని ఎన్జీ కళాశాలలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి కమ్యూనిస్టు పార్టీలో పూర్తి కాలం కార్యకర్తగా మారారు .ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో పనిచేస్తూ అనంతరం సీపీఐ(ఎం)లో కీలక నేతగా ఎదిగారు. ప్రారంభంలో సీపీఐ(ఎం)లో కీలకంగా ఉంటూ దండంపల్లి గ్రామ సర్పంచ్‌గా కూడా రెండు దశాబ్దాలకు పైగా సేవలందించారు. రైతు ,వ్యవసాయ కార్మిక కార్మిక ఉద్యమాల్లో కీలక భూమిక పోషించారు. నల్లగొండ జిల్లాలో సీపీఐ(ఎం) విస్తరణ కోసం అహర్నిశలు కృషి చేశారు. నల్గొండ జిల్లా ఉద్యమ నిర్మాతలైన వివిఎన్, స్వరాజ్యం, నర్రా రఘువరెడ్డి లాంటి ఉద్దండ అనేకులతో కలిసి పార్టీలో కీలకంగా వ్యవహరించారు. నల్లగొండ జిల్లాలో కార్మిక ఉద్యమాన్ని పటిష్టం చేసేందుకు సీఐటీయూలో చాలా కాలం పని చేసారు. సీపీఐ(ఎం) నల్లగొండ డివిజన్ కార్యదర్శి గాను చాలా కాలం సేవలు అందించారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులుగా కూడా చాలాకాలం బాధ్యతలు నిర్వర్తించారు. స్వాతంత్ర్యసమరయోధుల పెన్షన్ల కోసం చివరి వరకు వెళ్లి కొట్లాడారు. సమరయోధుల పెన్షన్ల సంఘం కన్వీనర్ గాను వ్యవహరించారు. చివరి వరకు నమ్ముకున్న కమ్యూనిస్టు సిద్ధాంతానికి కట్టుబడి నిలబడ్డారు. ప్రజాస్వామ్యంపై అచంచల విశ్వాసంతో తీవ్ర



వయోభారంలోనూ ఈ నెల 13వ తేదీన జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. తన స్వగ్రామం పిట్టంపల్లి వరకు వెళ్లి ఓటు వేసి రావడం ఆయన నిబద్ధతకు నిదర్శనం. బుధవారం సాయంత్రం కూడా టీవీ చూస్తూ గడిపిన అనంతరామ శర్మ హఠాత్తుగా మరణించారు. అనంతరామ శర్మకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఆయన సతీమణి 2013లో మరణించారు.



సంతాపం తెలిపిన సీపీఎం నేతలు.

అనంతరామ శర్మ మృతి విషయం తెలిసిన సీపీఐ(ఎం) నేతలు ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి సంతాపం ప్రకటించారు. అనంతరామ శర్మ పార్థివదేహంపై ఎర్రజెండాను కప్పి సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మల్లు లక్ష్మి, జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, పార్టీ నేతలు తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య బండా శ్రీశైలం, , పాలడుగు నాగార్జున, లక్ష్మీ నారాయణ, పాలడుగు ప్రభావతి, సయ్యద్ హాశం, సలీం, దండెంపల్లి సత్తయ్య, పుచ్చకాయల నర్సిరెడ్డి జోహార్లు అర్పించారు.

అనంతరామశర్మ మృతిపట్ల కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, మాజీ ఎమ్మెల్యేలు నంద్యాల నరసింహారెడ్డి, జూలకంటి రంగారెడ్డి తమ సంతాపం తెలిపారు. సింగపూర్‌లో ఉన్న ఆయన చిన్న కుమారుడు వచ్చాక అంతక్రియలు నిర్వహించినట్లు తెలిసింది.

అనంతరామశర్మ మృతిపట్ల సీపీఐ(ఎం) యాదాద్రిభువనగిరి జిల్లా కమిటీ సంతాపం ప్రకటించింది. సంతాపం ప్రకటించిన వారిలో జిల్లాకార్యదర్శి ఎండి.జహంగీర్, జిల్లానేతలు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ, కల్లూరి మల్లేశం, మటూరి బాలరాజుగౌడ్, దాసరిపాండు, మేక అశోక్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

పెన్నా అనంతరామ శర్మ మృతి పట్ల సంతాపం

నవతెలంగాణ-సూర్యాపేట

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు పెన్నా అనంతరామశర్మ మృతి పట్ల సీపీఐ(ఎం) సూర్యాపేట జిల్లా కార్యదర్శివర్గసభ్యులు కొలిశెట్టియాదగిరిరావు బుధవారం సంతాపం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఐటీయూ ఉమ్మడి జిల్లా కార్యదర్శిగా ఉన్నప్పుడు అనేక సలహాలు, సూచనలు చేసేవారన్నారు.ఆయన తనకు గురువు లాంటివారన్నారు.ఆయన మృతి చాలా బాధాకరమన్నారు.ఆయన ఆశయసాధనకు కృషి చేస్తామన్నారు



29వతేదీవరకు యూనిఫామ్‌లను పూర్తి చేయాలి

● అదనపు కలెక్టర్ పూర్ణచందర్

నవతెలంగాణ- చిట్యాలటౌన్

ఈ నెల 29వతేదీవరకు యూనిఫామ్‌ల స్టిచింగ్ పూర్తిచేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూర్ణచందర్ ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు యూనిఫాం తయారు చేయడానికి సమ భావన సంఘాలకు అప్పగించారు. చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని ముత్యాలమ్మ గూడెం లో స్టిచ్చింగ్ సెంటర్ ను ఏర్పాటు చేశారు .ఈ సెంటర్ ను బుధవారం అదనపు కలెక్టర్ సందర్శించారు. అక్కడ ఉన్న మహిళా సంఘ సభ్యులకు ఈనెల 29 వరకు యూనిఫామ్ లను పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి నాగిరెడ్డి, మెప్మా పిడి కరుణాకర్ ,మెప్మా టిఎంసి సరిత ,మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.

ఆర్టీసీ డిపోలో హెల్త్ క్యాంపు

నవతెలంగాణ -దేవరకొండ



దేవరకొండ ఆర్టీసీ డిపోలో బుధవారం గ్రాండ్ హెల్త్ చాలెంజ్ 2024 కార్యక్రమంలో భాగంగా హెల్త్ క్యాంపు నిర్వహించినట్లు డిపో మేనేజర్ రాజీవ్ ప్రేమ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల ఆరోగ్యం బాగుండాలని ఈ హెల్త్ క్యాంపు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు, ఉద్యోగులు, హెల్త్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాకేష్ రెడ్డిని గెలిపించండి


●బొడ్డు పల్లి జయంత్

నవతెలంగాణ -డిండి

ఈ నెల 27 న జరిగే నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి ఏనుగు రాకేష్ రెడ్డి ని గెలిపించాలని ఆ పార్టీ యూత్ డిండి మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు పల్లి జయంత్ బుధవారం ఒక ప్రకటనలో పట్టభద్రులను కోరారు. నిరుద్యోగుల సమస్యలు శ్యాసన మండలిలో ప్రశ్నించే వ్యక్తి, విద్యావంతుడు, బిట్స్ పిలాని మేనేజ్మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ లో డబుల్ పీజీ చేసిన వ్యక్తి ఏనుగుల రాకేష్ రెడ్డి అని పేర్కొన్నారు. బ్యాలెట్ పేపర్ లోని సీరియల్ నంబర్ 3 కు ఎదురుగా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రులను కోరారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ -త్రిపురారం



త్రిపురారం జిల్లా పరిషత్తు పాఠశాలలో బుధవారం 2002-03 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. చదువుకున్న రోజుల్లో పాత జ్ఞాపకాలు గుర్తు చేసుకుని వారి కష్టసుఖాలు పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భిక్షం రెడ్డి, వెంకట్ రెడ్డి, మాలతి, రాజశేఖర్ రెడ్డి, ఖాజా మొయినుద్దీన్, విద్యార్థులు పులి శ్రీనివాసు గౌడ్, పడిశల వెంకన్న, పడిశల శ్రీను, షేక్ ఇబ్రాహీం, లక్ష్మీ నారాయణ, వెంకటేశ్వర్లు, నిరంజన్ , గుడిపాటి కృష్ణ, స్వరూప,పద్మ,అలివేలు సాయి కరుణ, భారతి, మానస, పూర్వ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు తృతీయ ఆరాధన మహోత్సవం

నవ తెలంగాణ -నకిరేకల్

కరుణానంద అచల గురు మందిర పీఠాధిపతి అచల సద్గురు శ్రీ పూర్ణానంద కర్నాటి పాండురమ్మ రాజయోగిని మాతాజీ తృతీయ ఆరాధన మహోత్సవం ఈనెల 23న గురు మందిరంలో నిర్వహిస్తున్నట్లు కమిటీ ప్రతినిధులు తెలిపారు.అదేవిధంగా నూతన అధ్యక్షుడిగా దేవరశెట్టి మధుసూదన్ తో పాటు నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం కూడా జరుగుతుందని సభ్యులందరూ సకాలంలో హాజరు కావాలని కోరారు.

సీఎంఆర్ లక్ష్యాన్ని వెంటనే పూర్తి చేయాలి

● కలెక్టర్ దాసరి హరిచందన

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్



రైస్ మిల్లర్లు కస్టమ్ మిల్లింగ్ రైస్(సీఎంఆర్) లక్ష్యాన్ని వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ దాసరి హరిచందన ఆదేశించారు. బుధవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్లో రైస్ మిల్లర్లతో 2023- 24 వానాకాలం, యాసంగి కష్టం మిల్లింగ్ రైస్ పై సమీక్షించారు. 2023-24 వానకాలానికి సంబంధించిన సీఎంఆర్ ను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. కాగా జిల్లాలో వానకాలంలో మిల్లర్లకు ప్రభుత్వం 3,22,754 మెట్రిక్ టన్నుల ధాన్యం ఇవ్వగా, 216816 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యాన్ని మిల్లర్లు ప్రభుత్వానికి సీఎంఆర్ రూపంలో ఇవ్వాల్సి ఉంది. ఇందుకుగాను మిల్లర్లు లక్ష4 వేల451 మె.టన్నుల బియ్యం ఇచ్చారు. ఈ విషయం పై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తక్కిన 1,16,365 మె. ట సీఎంఆర్ ను సైతం వెంటనే చెల్లించాలని సూచించారు. కొందరు మిల్లర్లు 40 శాతం కన్నా తక్కువగా ఉన్నారని, వారు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి త్వరితగతన చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు.15 రోజుల్లో పురోగతి కనిపించాలని అన్నారు. 2023-24 యాసంగికి సంబంధించి ఇప్పటివరకు మిల్లర్లు 29812 మెట్రిక్ టన్నులు మాత్రమే ఇచ్చారని, తక్కినది సైతం ఇవ్వాలని ఆదేశించారు. యాసంగి సీఎంఆర్‌ను వేగవంతం చేయాలని ఆదేశించారు. మిల్లర్ల ప్రతినిధులు మాట్లాడుతూ సాధ్యమైనంతవరకు సీఎంఆర్ డెలివరీని ఎక్కువ మొత్తంలో చేసేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఎఫ్ సి ఐ జిల్లా మేనేజర్ సుశీల్ కుమార్ సింగ్, ఎఫ్ సి ఐ మేనేజర్ శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ నాగేశ్వరరావు, జిల్లా పౌర సరఫరాల ఆధికారి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లం పట్టివేత

నవ తెలంగాణ- కొండమల్లేపల్లి



మూడు క్వింటాళ్ల 60 కేజీల నల్లబెల్లం, 80 కేజీల పట్టికను ఆటోలో అక్రమంగా తరలిస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై రామ్మూర్తి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ...బుధవారం తెల్లవారుజామున వద్దిపట్ల గ్రామానికి చెందిన రామావత్ రాజు హైదరాబాదు నుండి ఆటోలో నాటు సారా తయారు చేసేందుకు మూడు క్వింటాళ్ల 60 కేజీల నల్ల బెల్లం, 80 కేజీల పట్టికను వద్దిపట్లకు తరలిస్తున్నారు. పోలీసులకు అందిన సమాచారం మేరకు బుధవారం తెల్లవారుజామున స్థానిక హైదరాబాద్ కొండమల్లేపల్లి రహదారిపై కాపుగాసి ఆటోను పట్టుకున్నారు. ఆటోను, ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామ్మూర్తి తెలిపారు.

పట్ట భద్రుల ద్రోహులు బీజేపీ, బీఆర్ఎస్‌లు : బీఎల్ఆర్

నవతెలంగాణ-మిర్యాలగూడ



బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు పట్ట భద్రుల ద్రోహులని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, వికలాంగుల రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ ముతినేని వీరయ్య ఆరోపించారు. బుధవారం పట్టణంలోని గ్రంథాలయంలో పట్టభద్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టభద్రుల ఆత్మబంధువు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగుల సంక్షేమం కోసం కట్టుబడి ఉందన్నారు. ప్రతి సంవత్సరం 2 కోట్ల ఉద్యోగాలు ఇస్త అని మోసం చేసిందని, బీజేపీని చిత్తు చిత్తు గా ఓడించాల్సిన అవసరం ఉందన్నారు. బీఆర్ ఎస్ 10 ఏండ్ల లో ఉద్యోగాలను మార్కెట్ లో కూరగాయలు మాదిరిగా అమ్మిందన్నారు .బీఆర్ఎస్ కు పట్టభద్రుల ఓటు అడిగే నైతిక హక్కు లేదని చెప్పారు. మొదటి ప్రాధాన్యత ఓటు కాంగ్రెసు పార్టీ అభ్యర్థి ,తీన్మార్ మల్లన్న వేసి భారీ మెజారిటీతో గెలిపిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నేడు మంత్రి కోమటిరెడ్డి పుట్టినరోజు వేడుకలు

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ పుట్టినరోజు వేడుకలను గురువారం నల్లగొండలోని మంత్రి కోమటిరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించనునట్లు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పుట్టినరోజు వేడుకల సందర్భంగా ఉదయం 9:30 గంటలకు క్యాంపు కార్యాలయంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి నట్లు పేర్కొన్నారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలకు పటిష్ట బందోబస్తు

● పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

ఎస్పీ చందనా దీప్తి

నవతెలంగాణ -నల్లగొండ టౌన్



ఈనెల 24 నుండి జూన్ 3 వరకు ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు జరగనుండగా, మధ్యాహ్నం 2:30 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు ఇంటర్మీడియట్ సెకండియర్ పరీక్షలు జరగనున్న నేపథ్యంలో పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా యస్.పి చందనా దీప్తి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పరీక్షా కేంద్రాల సమీపంలో ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్,ఇంటర్ నెట్ సెంటర్స్, అన్ని మూసి వేయాలని ఆదేశించారు. పరీక్షా సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దు అని ఎలాంటి సభలు సమావేశాలు నిర్వహించ కూడదు అని పేర్కొన్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పరీక్ష నిర్వహణకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు.

నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడిపితే చర్యలు

నెంబర్ ప్లేట్ లు లేని 25 వాహనాలపై కేసులు నమోదు

వాహనాలకు నంబర్ ప్లేట్లు లేకుండా నడిపితే కఠిన చర్యలు తప్పవని జిల్లాలో ప్రతి రోజూ స్పెషల్ డ్రైవ్ లు నిర్వహిస్తూ ట్రాఫిక్ నిబంధనల విరుద్ధంగా వాహనాలు నడిపే వారిపై చర్యలు తీసుకోబడతాయని ఎస్పీ చందనా దీప్తి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ కేంద్రంలోని స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించి 25 వాహనాల పైన కేసులు నమోదు చేసినట్టు తెలిపారు. నెంబర్ ప్లేట్స్ ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ఉండాలని లేని యెడల వారిపై చట్టరీత్యా చర్యలు ఉంటాయన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత :ఏడీఏ

నవతెలంగాణ- మిర్యాలగూడ

నేడు గురువారం మిర్యాలగూడ పట్టణంతో పాటు మండలంలోని కొన్ని గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏడీఏ కోడి రెక్క రవికుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మిర్యాలగూడ 220కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఉదయం 7 గంటల నుండి 9గంటల వరకు 220 కేవీ సబ్ స్టేషన్ నుండి వచ్చు 33 కెవి ఫీడర్లకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. దీనివల్ల మిర్యాలగూడ మున్సిపాలిటీ మొత్తం, మిర్యాలగూడ రూరల్ మండలంలోని కొత్తగూడెం, నందిపాడు, బి అన్నారం, వెంకటాద్రిపాలెం సబ్ స్టేషన్ ల పరిధిలో ఉన్న గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని తెలిపారు. విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

శిథిలావస్థ భవనాలను గుర్తించాలి

● మున్సిపల్ కమిషనర్ ముసబ్ అహ్మద్

నవతెలంగాణ- నల్లగొండ టౌన్



వర్షాకాలం సమీపిస్తున్నందున నల్లగొండ పట్టణంలో శిథిలావస్థలో ఉన్న భవనాలను గుర్తించి వాటికి మరమ్మతులు చేయించుకోవాలని యాజమాన్యాలకు సూచించాలని మున్సిపల్ కమిషనర్ ముసాబ్ అహ్మద్ సూచించారు. బుధవారం నల్లగొండ మున్సిపల్ కార్యాలయంలోటౌన్ ప్లానింగ్, వార్డ్ ఆఫీసర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. వాడు ఆఫీసర్లు తమ తమ వార్డులలో భవనాలను గుర్తించి చిన్న చిన్న రిపేర్లు ఉన్నట్లయితే యాజమాన్యాలు రిపేర్లను చేయించుకునే విధంగా సూచనలు చేయాలని, కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్న భవనాలను తొలగించియాలని సూచించారు. పట్టణ ప్రజలు కూడా శిథిలావస్థ భవనాలను గుర్తించి మున్సిపల్ అధికారులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ఇలా చేయడం వల్ల ప్రాణ ఆస్తి నష్టాన్ని నివారించవచని తెలిపారు.ఈ సమావేశంలో ఏసీబీ నాగిరెడ్డి, వార్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

నకిరేకల్ లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ- నకిరేకల్



నకిరేకల్ లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని క్లబ్ పీడీజీ డాక్టర్ యానాల మోహన్ రెడ్డి, అధ్యక్షుడు ఉప్పల వెంకటరమణ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక లయన్స్ చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో ఎన్నుకున్నారు. ఈ కార్యవర్గం 2024 - 2025 సంవత్సరానికి ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.నూతన అధ్యక్షునిగా బీచినేపల్లి ప్రకాష్ రావు, ప్రధాన కార్యదర్శిగా ఆడెపు కృష్ణమూర్తి, కోశాధికారిగా శివకోటి ఆంజనేయులు గుప్తా, ఉపాధ్యక్షులు గా రేపాల సతీష్, దుస్స సత్యనారాయణ, సహాయ కార్యదర్శిగా నెమరుగొమ్ముల సూర్యచంద్రరావు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ కందాల పాపి రెడ్డి, జోన్ చైర్మెన్‌రావిరాల అశోక్, పూర్వాధ్యక్షులు బొల్లం కృష్ణమూర్తి, అధ్యక్షుడు నెమరుగొమ్ముల రామ్మోహన్రావు, తక్కెల్లపల్లి ప్రభాకర్ రావు, ఎల్లపురెడ్డి యాదగిరిరెడ్డి, ఎర్ర శంభు లింగారెడ్డి, దామరాజు సూర్య కుమార్, పోతుల మల్లయ్య, దైద రవీందర్, పెండెం సదానందం, నూనె వాసు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సూర్యాపేట
2
గురువారం | మే 23, 2024 | www.navatelangana.com

విద్యుద్ఘాతంతో వ్యక్తి మృతి

నవతెలంగాణ-తుంగతుర్తి



విద్యుత్ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్‌కు 11 కేవీ విద్యుత్ తీగలు తగలడంతో విద్యుత్ షాక్ కు గురై ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన అరవపల్లి మండల పరిధిలోని లోయపల్లి గ్రామ శివారులో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలప్రకారం..తుంగతుర్తి మండల పరిధిలోని మంచ్యతండా గ్రామపంచాయతీ ఆవాసతండా అయిన లకుపతితండాకు చెందిన లకావత్ సోములు అలియాస్ జనార్ధన్ (32) కొన్ని రోజులుగా విద్యుత్ కాంట్రాక్టర్ తిరుపతిరెడ్డి దగ్గర రోజువారి కార్మికుడిగా పనిచేస్తున్నాడు.ఈ క్రమంలో బుధవారం అర్వపల్లి మండలపరిధిలోని లోయపల్లి గ్రామ వ్యవసాయబావుల వద్ద లూజులైన్లు సరి చేసే క్రమంలో లూజ్‌లైన్ల మధ్యలో మరొక స్తంభం వేయడానికి ట్రాక్టర్‌తో డ్రిల్ చేస్తున్నారు.ఈ క్రమంలో పైన ఉన్న 11కేవీ విద్యుత్ తీగల లైన్ ట్రాక్టర్‌కు తగలడంతో ట్రాక్టర్ పట్టుకొని ఉన్న లకావత్ సోములుకు విద్యుత్‌షాక్‌కు గురై తీవ్ర గాయాలయ్యాడు,దీంతో అతడిని సూర్యాపేటకు తరలిస్తుండగా మార్గమధ్యలో చనిపోయినట్టు తెలిపారు.మృతునికి భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు.

ఈతపోటీల్లో శిల్ప శ్రీనివాస్‌కు కాంస్యపతకం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఈనెల 22,23వ తేదీల్లో సికింద్రాబాద్‌లోని జీహెచ్ఎంసీ సిమ్మింగ్‌పూల్‌లో బుధవారం నిర్వహించిన ఈత పోటీల్లో హుజూర్‌నగర్ పట్టణ వాసి శిల్పా శ్రీనివాస్‌కు 200 మీటర్ల బ్రెస్ట్ స్ట్రోక్ పోటీలో కాంస్య పతకం లభించింది. పాన్‌ఇండియా నేషనల్ గేమ్స్ ఫెడరేషన్ స్విమ్మింగ్ ఛాంపియన్ వారు నిర్వహించిన ఈ పోటీలలో తెలంగాణ రాష్ట్రం తరపున ఈత శిక్షకులు పొట్టబత్తిని పాండురంగారావు లక్ష్మీ దంపతుల ఆధ్వర్యంలో శిల్ప శ్రీనివాస్ ఈ పోటీలలో పాల్గొన్నారు. శ్రీనివాస్ కౌశ్య పథకం సాధించినందుకు మిత్రులు శ్రేయోభిలాషులు శ్రీనివాస్‌ను అభినందించారు.



మునగాల జెడ్పీటీసీగా జ్యోతికి తీర్పు రావడం సీపీఐ(ఎం) విజయం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లులక్ష్మీ

నవతెలంగాణ-సూర్యాపేట



హైకోర్టులో విచారణ తర్వాత జ్యోతి స్టాలిన్‌రెడ్డిని మునగాల జెడ్పీటీసీగా న్యాయమూర్తి తీర్పు ఇవ్వడం సీపీఐ(ఎం) విజయంగా భావిస్తున్నామని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మీ అన్నారు.బుధవారం స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయంలో నారాయణ గూడెం సీపీఐ(ఎం) అభ్యర్థి దేశిరెడ్డి జ్యోతి స్టాలిన్‌రెడ్డి మునగాల జెడ్పీటీసీగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా జరిగిన అభినందనసభలో ఆమె మాట్లాడారు.2019లో జరిగిన జెడ్పీటీసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ గెలుపు చెల్లందంటూ హైకోర్టు విచారణ జరిపి తీర్పునిచ్చిందన్నారు.జెడ్పీటీసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ తప్పుడుపత్రాలను సమర్పించి తప్పుడు పద్ధతుల్లో గెలిచారని వీరి గెలుపు చెల్లదంటూ నాడు సీపీఐ(ఎం) అభ్యర్థి దేశిరెడ్డి జ్యోతిస్టాలిన్‌రెడ్డి హుజూర్‌నగర్ కోర్టును 2019లో ఆశ్రయించిందన్నారు. కాగా 2024 ఫిబ్రవరిలో 05న బీఆర్ఎస్ అభ్యర్థి నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ గెలుపు చెల్లదంటూ కోర్టు తీర్పునిచ్చిందని తెలిపారు. వెంటనే కోర్టు దేశిరెడ్డి జ్యోతి స్టాలిన్‌రెడ్డిని జెడ్పీటీసీగా పేర్కొంటూ తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు. కాగా నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ తిరిగి హైకోర్టును ఆశ్రయించడం జరిగిందని,హైకోర్టులో విచారణ జరిగిన తర్వాత జ్యోతిని మునగాల జెడ్పీటీసీగా ప్రకటిస్తూ కోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. ఈ తీర్పు ను సీపీఐ(ఎం) విజయంగా భావిస్తున్నామని పేర్కొన్నారు.మునగాల పరగణాలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నుండి నేటి వరకు అనేకమంది ఎర్రజెండా నాయకత్వాన పేద ప్రజలపక్షాన నికరంగా నీతిగా, నిజాయితీగా నిలబడి ప్రాణాలర్పించిన వారికి ఈ విజయాన్ని అంకితం చేస్తున్నామని స్పష్టం చేశారు. అదేవిధంగా రానున్న కాలంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు జ్యోతి స్టాలిన్‌రెడ్డిని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు బుర్రి శ్రీరాములు, పార్టీ మండల కార్యదర్శి చందా చంద్రయ్య, కార్యదర్శులకు సభ్యులు జూలకంటి విజయలక్ష్మి, దేశిరెడ్డి స్టాలిన్‌రెడ్డి, నారాయణగూడ గ్రామ శాఖ కార్యదర్శి మల్లారెడ్డి, వెంకట్‌రెడ్డి, సురేష్, రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దొంగలొస్తున్నారని మోటారుబోర్లను భద్రపరిచాం

- 'నవతెలంగాణ'వార్తాకథనానికి స్పందన

నవతెలంగాణ-కోదాడరూరల్



'నవతెలంగాణ' పత్రికలో బుధవారం ప్రచురితమైన మున్సిపాలిటీలో రూ.20 లక్షలకు పైగా అవినీతి జరిగింది? అన్నవార్తకు అధికారులు బుధవారం స్పందించారు. మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో వేసవిలో ప్రజలు ఎదుర్కొంటున్న మంచినీటి ఎద్దడిని తీర్చడానికి ప్రభుత్వం మంజూరు చేసిన అత్యవసర నిధులను ఇష్టారాజ్యంగా స్వాహ చేసినట్లు డిప్యూటి ఇంజనీర్ బి. సత్యారావు, ఏఈ బి.అంజలి, నరేందర్, ఏఇఇ రాజురెడ్డి, స్థల, రికార్డులను పరిశీలించారు. మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో మంచినీటి సమస్య పరిష్కారం కోసం వివిధ ప్రదేశాలలో బోర్లు వేసి, స్విచ్ బోర్డులు, ఎలక్ట్రికల్ వైర్లు పైపులైను ఏర్పాటు చేయుటకుగాను రూ లు 5.87 లక్షలతో ఆన్‌లైన్ టెండర్‌ను తేది 05.11.2022న పిలవనైనదన్నారు. ఆన్‌లైన్ టెండర్ ద్వారా వర్క్ ఆర్డర్ పొందిన తదుపరి 16వ వార్డులో 3 బోర్లు, స్విచ్ బోర్డులు, ఎలక్ట్రికల్ వైర్లు, మంచినీటి పైపులైను నిర్మాణం చేయుడంజరిగిందన్నారు.ప్రస్తుతం వేసవి నీటి ఎద్దడికారణంగా ఆ బోర్లు ఎండిపోయి నిరుపయోగంగాఉన్నాయన్నారు.ఆ ప్రాంతమందు సరైన రక్షణ వసతులు లేక కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు స్విచ్ బోర్డులు, ఎలక్ట్రికల్ వైర్లు ఎత్తుకెళ్తున్నారన్నారు. వెంటనే ఆయా ప్రదేశాల్లోని మోటార్లను తీసుకొచ్చి కార్యాలయంలోని స్టోర్‌రూమ్‌లో భద్రపరిచామన్నారు. ప్రస్తుత వేసవిలో 16వ వార్డులో ఎటువంటి బోరు గాని వేయలేదన్నారు.కానీ కొంతమంది కాంట్రాక్టర్లు వ్యక్తిగత కక్షలతో, వారి స్వలాభం కోసం, పురపాలక సంఘాన్ని అప్రతిష్టపాలు చేస్తున్నారని పేర్కొన్నారు.

ప్రశ్నించే గొంతుకను గెలిపించండి

నవతెలంగాణ-తుంగతుర్తి

ప్రశ్నించేగొంతుక నిత్యం ప్రజల సమస్యలపై పోరాడే కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు వెలిశాల శేఖర్ కోరారు. బుధవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ తీన్మార్ మల్లన్నను ఎన్నికల్లో గెలిపించి శాసనమండలికి పంపినట్టయితే సమాజానికి ఉపయోగపడ్తారన్నారు.మల్లన్నకు మొదటి ప్రాధాన్యతా ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

మంత్రి ఉత్తమ్‌పై చేసిన ఆరోపణలను వెనక్కు తీసుకోవాలి

నవతెలంగాణ-చిలుకూరు

రాష్ట్ర భారీనీటి పారుదల శాఖమంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిపై బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి చేసిన ఆరోపణలను వెనక్కు తీసుకోవాలని కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బట్టుఅమ్మునాయక్ డిమాండ్ చేశారు.బుధవారం మండలంలోని జానకి నగర్‌తండా గ్రామంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.నీతి నిజాయితీకి మారుపేరు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అని, ఆయనపై మహేశ్వర్‌రెడ్డి ఆరోపణలు చేయడం సరికాదన్నారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో సీపీఐ(ఎం),సీపీఐ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. రానున్న స్థానిక సంస్థలైన గ్రామపంచాయతీ, ఎంపీపీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో మండలవ్యాప్తంగా మిత్రపక్షాలఆధ్వర్యంలో కాంగ్రెస్ సత్తా చాటాలన్నారు.ఈ సమావేశంలో బట్టు శ్యామ్‌కుమార్, బర్మావత్ రాజేశ్‌నాయక్, నెల్లూరు బ్రహ్మచారి,మల్సూర్, శ్రీనివాస్,లచ్చిరాం, పవన్,నాగు ,రాము,బాలకోటి, హత్య, భారతి, నాగమణి, నరేంద్రాచారి పాల్గొన్నారు.



కోదాడలో..

కోదాడరూరల్ : దేశ రక్షణ కోసం సేవ చేసిన ఒక సైనికుడు, రాష్ట్ర అభివృద్ధికై నిరంతరం పరితపిస్తున్న మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డిపై బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వరరెడ్డి చేసిన వ్యాఖ్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి నివాస గృహంలో పట్టణ అధ్యక్షులు వంగవీటిరామారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకర్లల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో కొత్తగా యూ టాక్స్ వసూలు చేస్తున్నారని రూ.500 కోట్లు చేతులు మారాయని, సివిల్ సప్లై శాఖలో 100 కోట్ల రూపాయల వసూలు చేసి సీఎం రేసులో ఉన్నానని చెప్పడానికి మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి ఢిల్లీకి డబ్బులు పంపించారని అర్థంలేని ఆరోపణలు చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, మాజీ డీసీసీబీ చైర్మెన్ ముత్తవరపు పాండురంగారావు, మున్సిపల్ వైస్‌చైర్మెన్ కందుల కోటేశ్వరరావు, కౌన్సిలర్ గంధం యాదగిరి, ఎస్‌కె.దావల్, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నను గెలిపించాలని కోరుతూ ప్రచారం

నవతెలంగాణ-తిరుమలగిరి



నల్గొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థిగా కాంగ్రెస్ బలపరిచిన తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని కోరుతూ బుధవారం తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ పార్టీ మండలఅధ్యక్షులు వై.నరేష్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, మండలవర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమ్మిలాల్ మాట్లాడారు.ఈనెల 27న జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన ప్రశ్నించే గొంతుకగా బడుగు ,బలహీన వర్గాల ఆశాజ్యోతి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలనికోరారు. ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను గెలిపిస్తే పట్టబద్దుల సమస్యల పరిష్కారం కోసం వారి హక్కుల కోసం రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తారన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షులు పేరాల వీరేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు రాపాక సోమేష్, గడ్డి దిలీప్, బోండ్ల వంశీ, ధరావత్ రాములునాయక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యతో పాటు విజ్ఞానవంతుల్ని గెలిపించాలి

- ప్రశ్నించే గొంతుక బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డి
- ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

ఈ నెల 27న జరుగనున్న నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యతో పాటు విజ్ఞానవంతుడైన బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని మాజీమంత్రి, ఎమ్మెలే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పిలుపునిచ్చారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం జిల్లా కేంద్రంలో మాజీమంత్రి శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌తో కలిసి ఆయన ప్రచారం నిర్వహించి మాట్లాడారు. గ్రంధాలయంలో ఆయన పాఠకులతో మాట్లాడారు. అలాగే బూత్ లెవల్ ఇన్‌చార్జిలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.అనంతరం మాట్లాడుతూ చట్టసభల్లో ప్రశ్నించే గొంతుకగా నిలిచేందుకు ఉన్నత విద్యావంతుడు, సమస్యలపై పోరాడే తత్వం ఉన్న అభ్యర్థి రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాల న్నారు.ఇన్నేండ్లుగా ప్రశ్నించేగొంతుక అన్న కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న మోసగించే గొంతుకగా మారాడని ఎద్దేవా చేశారు. ఓ యూట్యూబ్ ఛానల్ ముసుగులో బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు పాల్పడ్డ మల్లయ్య బాగోతం ఒక్కొక్కటిగా బయట పడుతున్నాయన్నారు. ఇంకా ఆయన మీద ఉన్న కేసుల్లో అత్యధికంగా మహిళలు పెట్టినవేనన్నారు.వాటిని ఏదో ఉద్యమాల కేసులైనట్టు గొప్పగా చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ ఎన్నికల్లో ఆయనకు డిపాజిట్ దక్కడం కష్టమేనన్నారు. ఇక బీజేపీ అభ్యర్థి పోటీలో ఉన్నప్పటికి ప్రజల్లో మాత్రం లేనట్టేనని తెలిపారు.కేవలం ఎన్నికలప్పుడు మాత్రమే కనపడి తర్వాత అడ్రస్ లేకుండా పోయి మళ్ళీ ఇప్పుడు వచ్చి ఆయనేదో చేస్తానంటే ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. మాయమాటలు, నెరవేర్చలేని హామీలతో అధికారం చేపట్టిన కాంగ్రెస్, బీజేపీ రెండు యువతను మోసగించిన పార్టీలేనని విమర్శించారు. మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మేధావులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, యువత తమ తెలివైన, విలువైన ఓటును బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డికి వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, నాయకులు నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, రామచందర్‌నాయక్,గండూరి ప్రకాశ్ పాల్గొన్నారు.



ఐవీవో ఆధ్వర్యంలో రోడ్డుకు మరమ్మతులు చేయించడం అభినందనీయం

నవతెలంగాణ-కోదాడరూరల్

ఐవీవో ఆధ్వర్యంలో రోడ్డుకు మరమ్మతులు చేయించడం అభినందనీయమని ఇండియన్ వెటరన్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర అధికార ప్రతినిధి సత్యమూర్తి అరుణ్ అన్నారు. బుధవారం పట్టణంలోని లాన్స్‌నాయక్ గోపయ్య చారి విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుత తరం విద్యార్థుల్లో దేశభక్తి కరువైందనిఐవీఓ పక్షాన కళాశాల విద్యార్థుల్లో సామాజికసేవ,దేశభక్తి పెంపొందించడానికి కార్యచరణ రూపొందించామన్నారు. కోదాడ నుండి సింగారం వెళ్లే రోడ్డు కొన్నేండ్లుగా మరమ్మతులకు గురై ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో ఐవీఓ స్టేట్ కోఆర్డినేటర్, జిల్లా అధ్యక్షులు విశ్రాంత సైనిక అధికారి గుండా మధుసూదన్ చౌదరి సొంత ఖర్చులతో మరమ్మతులు చేయించడం అభినందనీయమన్నారు. సైన్యంలో పనిచేసే ఉద్యోగ విరమణ చేసిన సైనికులచే ఏర్పడిన తమ స్వచ్ఛంద సంస్థ సమాజ సేవ పై ఆసక్తి ఉన్న యువతను భాగస్వామ్యం చేస్తూ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. రాష్ట్ర కోఆర్డినేటర్,జిల్లా అధ్యక్షులు గుండా. మధుసూదన్ చౌదరి మాట్లాడుతూ 2022లో ప్రారంభమైన సింగారంరోడ్డు పనులు నేటి వరకు పూర్తి కాలేదని, అధికారులకు పలుమార్లు విన్నవించినా ఫలితం లేదన్నారు.రోడ్డుపై గుంతలు పడి ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో తన వివాహ వార్షిక వేడుక సందర్భంగా తన సతీమణి ఐ వి వో ఉమెన్స్ వైస్ ప్రెసిడెంట్ లక్ష్మి రోడ్డుకు మరమ్మతులు చేయించాలని కానుకగా కోరగా 48 గంటల్లో రెండు లక్షల పైగా సొంత డబ్బులతో రోడ్డుకు మరమ్మతులు చేయించానని సమాజసేవ తమ కర్తవ్యం అన్నారు. రోడ్డు నిర్మాణ పనులు నాణ్యత లేవని రోడ్డు పక్కన మిషన్ భగీరథ పైపు లీకేజీ కారణంగా రోడ్డుపై నీళ్ళు నిలుస్తున్నాయని ఆ శాఖ అధికారులు నిర్వహణ బడ్జెట్‌తో ఎందుకు పనులు పూర్తి చేయించడం లేదని ప్రశ్నించారు. రోడ్డు నిర్మాణ పనులకు సంబంధించిన ఎంబీ బుక్ సంబంధిత అధికారులు వెల్లడించాలన్నారు. పత్రికల ద్వారా రోడ్డు సమస్యను ఐవీఓ పక్షాన వెలుగులోకి తెస్తున్నామన్నారు.అనంతరం గోపయ్య చారి విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సమావేశంలో యూత్ వింగ్ ప్రెసిడెంట్ పి.సత్యబాబు, పాటరన్ జగనీప్రసాద్, గుండపునేని నాగేశ్వర్‌రావు,యూత్ వింగ్ వైస్‌ప్రెసిడెంట్ ఎస్ఎస్.రావు, పీఆర్ఓ రమేశ్, ఉమెన్ సేవింగ్ వైస్ ప్రెసిడెంట్ గుండా లక్ష్మీ సభ్యులు కుమారి పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్‌మల్లన్నను గెలిపించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోటగోపి

నవతెలంగాణ-మద్దిరాల



నల్గొండ,ఖమ్మం,వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెసఅభ్యర్థి తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి పిలుపునిచ్చారు.బుధవారం మండల కేంద్రంలో నిర్వహి ంచిన ఆపార్టీ మండల కమిటీ సమా వేశంలో ఆయన మాట్లాడారు. నల్లగొండ, వరంగల్, ఖమ్మం ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానికి జరగనున్న శాసనమండలి ఎన్నికల్లో కాంగ్రెస్ కు సీపీఐ(ఎం) మద్దతు తెలుపుతుందన్నారు. దేశంలో రాజ్యాంగ రక్షణ ప్రజాస్వామ్య హక్కులు కాపాడబడాలంటే మతోన్మాద బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి కల్లేపల్లిభాస్కర్, మండల నాయకులు పోలోజుసైదులు, పాదూరిమల్లారెడ్డి, చిదిరాల నారాయణ, ఆకులరమేశ్, బూర్గుల రాజారాం తదితరులు పాల్గొన్నారు.


ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-నేరేడుచర్ల

పట్టణంలోని ప్రాథ మిక ఆరోగ్యకేంద్రాన్ని బుధ వారం జిల్లా వైద్యా ఆరోగ్య అధికారి కోటాచలం ఆకస్మికంగా తనిఖీ నిర్వహి ంచారు.ఆరోగ్య కేంద్రంలోని పలు రికార్డులను తనిఖీ చేసి, సిబ్బందికి తగిన సూచన చేశారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రభుత్వాస్పత్రిలో కాన్పులు ఎక్కువగా జరి గేలా చూడాలన్నారు. ఎన్‌సీడీ,టీబీ, అన్ని కార్య క్రమాల లక్ష్యాలను అప్పటి కప్పుడు పూర్తి చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ నాగిని, డాక్టర్ సౌమ్యశ్రీ ,సీహెచ్ఓ సాల్వాడి శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ త్రినాథ్, సూపర్‌వైజర్లు శ్యాంసుందర్‌రెడ్డి, జయమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం



నవతెలంగాణ-కోదాడరూరల్

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలపరిధిలోని రామాపురం క్రాస్‌రోడ్ 65 నెంబర్ జాతీయ రహదారిపై బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం లారీ ఓ వ్యక్తిని ఢీకొట్టడంతో శరీరం మొత్తం నుజ్జునుజ్జైంది.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

యువకుడు,విద్యావంతుడైన రాకేశ్‌రెడ్డిని గెలిపించాలి

- మాజీ మంత్రులు కేటీఆర్,జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఈనెల 27న జరగనున్న పట్టభద్రులు ఎన్నికల్లో యువకుడు, విద్యావంతుడు, మేధావి ,ఉత్సాహవంతుడు, ప్రజా సమస్యల పట్ల అవగాహన ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డికి



ఓటేసి గెలిపించాలని మాజీమంత్రులు కేటీఆర్, గుంటకండ్లజగదీశ్‌రెడ్డి పట్టభద్రులకు పిలుపునిచ్చారు.మంగళవారం రాత్రి పట్టణంలోని శ్రీ లక్ష్మీ ఫంక్షన్‌హాల్‌లో నియోజకవర్గఇన్‌చార్జి ఒంటెద్దు నర్సింహారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన ఏ హామీని అమలు చేయలేదన్నారు.ప్రజలను మోసం చేస్తుందన్నారు. రైతు భరోసా ఇవ్వలేదని, రైతుల రుణమాఫీ చేయలేదని, కళ్యాణ లక్ష్మి పథకంలో ఆడపిల్లల పెండ్లిండ్లకు తులం బంగారం ఇస్తానని హామీని అమలు చేయలేదన్నారు. నిరుద్యోగ భృతి ,మహిళలకు పెన్షన్ ఇవ్వలేదన్నారు,బీఆర్ఎస్ అభ్యర్థికి పట్టభద్రులు ఓటువేయాలని కోరారు. జర్నలిజం పేరుతో ప్రజలను మోసం చేసే వ్యక్తి కాంగ్రెస్ అభ్యర్థిగా ఉన్నాడని, బ్లాక్ మెయిలర్,చీటర్ ఆయనపై 56 క్రిమినల్ కేసులు ఉన్నాయన్నారు.74 రోజులు చంచలగూడ జైలులో జైలు జీవితం గడిపాడని ఆరోపించారు. విద్యావంతుడు, రైతు కుటుంబం నుంచి వచ్చినవాడు, అమెరికాలో చేస్తున్న ఉద్యోగాన్ని వదిలిపెట్టి రాజకీయాలకు వచ్చిన రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు.మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిపై అనేక రకాల ఆరోపణలు చేసిన అభ్యర్థికి ఉత్తమ్‌కుమార్‌రెడ్డే మద్దతివ్వడం విడ్డూరంగా ఉందన్నారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్‌రెడ్డి మాట్లాడుతూ పట్టభద్రులు తనకు ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్,మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్‌కుమార్, నోముల భగత్,రాజ్యసభ సభ్యుడు బడుగు లింగయ్యయాదవ్,జెడ్పీటీసీ సైదిరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మెన్ జక్కుల నాగేశ్వరరావు,కడియం వెంకట్‌రెడ్డి, పట్టణ కార్యదర్శి బెల్లంకొండ అమర్ పాల్గొన్నారు.

లక్ష మల్లికా పుష్పపూజ

- స్వామివారి కల్యాణానికి సర్వం సిద్ధం
- ఎన్‌సీఎల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరం

నవతెలంగాణ-మఠంపల్లి

మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహుని తిరుకల్యాణ మహోత్సవంలో భాగంగా బుధవారం లక్షమల్లికా పుష్పపూజ శాస్త్రోక్తంగా నిర్వహించారు.ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహి ంచారు.బుధవారం అర్ధరాత్రి నుండి గురువారం తెల్లవారుజాము వరకు జరిగే కల్యాణానికి సర్వం సిద్ధం చేశారు. ఎదుర్కోలు మహోత్సవం నిర్వహించారు.







నాగార్జున సిమెంట్స్ వారు ఉచిత మెగావైద్యశిబిరం నిర్వహించారు. అర్ధరాత్రి వరకు భక్తులకు నాదస్వరకచేరి,భక్తి సంగీతం,గజేంద్రమోక్షం హరికథ,శ్రీ లక్ష్మీనర్సింహా నామసంకీర్తన, కోలాట, భజనలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.ఆయా కార్యక్రమాలలో అనువంశికధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, చెన్నూరు విజయ్ కుమార్, కార్యనిర్వాహణ అధికారి సిరికొండనవీన్, వేదపండితులు బొర్రావాసుదేవాచార్యులు, దేవాలయ అర్చకులు తూ మాటికృష్ణ మాచార్యులు,తూమాటి శ్రీనివాసా చార్యులు, బ్రహ్మాచార్యులు, రామాచార్యులు, పద్మనాభచార్యులు, లక్ష్మీ నర్సింహా మూర్తి, బద్రినాథ్‌చార్యులు, పణిభూషణమంగాచార్యులు, శ్రీనాథశర్మ, మహాదేవశర్మ పాల్గొన్నారు.

నగలు దొంగిలించిన మహిళ దొంగ అరెస్టు

- రెండు తెలుగురాష్ట్రాలలో 50కి పైగా కేసులు పెండింగ్

నవతెలంగాణ-కోదాడరూరల్

ఈనగలు దొంగలించిన మహిళ అరెస్టయిన సంఘటన పట్టణంలోని గోల్డ్ షాప్ బజార్‌లో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని బస్ స్టాండ్ లో గత నెల 18న మునగాల మండలం తిమ్మారెడ్డిగూడెం గ్రామానికి చెందిన మహిళ నుండి రూ. 2లక్షల విలువైన బంగారు ఆభరణాలు, నగదు దొంగతనం చేసిన కేసులో నిందితురాలిని టౌన్ పోలీసులు పట్టుకున్నారు. పట్టణంలోని గోల్డ్ షాప్ బజార్‌లో ఈ మహిళ అనుమానాస్పదంగా తిరుగుతుండగా టౌన్ ఎస్ఐ రంజిత్ రెడ్డి ,సిబ్బంది అదుపులోకి తీసుకుని విచారించారు. తన పేరు కర్రెద్దుల లలిత భర్త రవి అని నెల్లూరు జిల్లా కావాలి మండలం బుడంగుంట అని తెలిపింది.తాను బస్ స్టేషన్ నందు దొంగిలించిన బంగారు ఆభరణాలు ఒక చంద్రహారం, రెండు జతల చెవి దిద్దులు, ఒక ముక్కు పుడక, ఒక బంగారు ఉంగరం (సుమారు 6 తులాలు) రూ. 30వేల నగదును ఆమె వద్ద నుండి స్వాధీనం చేసుకున్నారు. నిందితురాలైన మహిళపై రెండు తెలుగు రాష్ట్రాలలో సుమారు 50కి కేసులు పెండింగ్‌లో ఉన్నాయి.అదేవిధంగా ఆమె పలుమార్లు జైలు శిక్ష అనుభవించిదని ఎస్ ఐ తెలిపారు.నిందితురాలి అరెస్టులో కీలకంగా వ్యవహరించిన పట్టణ ఎస్సై రంజిత్‌రెడ్డి, సిబ్బంది సతీష్, ఎల్లారెడ్డిలను టౌన్ సీఐ రాము అభినందించారు.

ఉపాధి హామీచట్టాన్ని పట్టణ ప్రాంతాలకు విస్తరించాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని పట్టణ ప్రాంతాలకు కూడా విస్తరించాలని వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయనాయుడు కోరారు.బుధవారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణ ప్రాంతాలకు ఈ చట్టాన్ని విస్తరించడం వల్ల పట్టణ ప్రాం తంలో ఉన్న పేదలకు లబ్ది చేకూరు తుందన్నారు.ఉపాధి హామీ పనులు నడుస్తున్న ప్రాంతాలలో కూలీలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు మంచినీరు వంటివి కల్పించాలన్నారు. సూర్యా పేట జిల్లావ్యాప్తంగా 2,61,106 మంది కూలీలకు జాబ్ కార్డులు ఉన్నాయన్నారు. ప్రస్తుతం 257 నుండి రూ.270 రూపాయలు కూలి పెంచారని ఇది ఏమాత్రం సరిపోదన్నారు. పెరుగుతున్న ధరలకనుగుణంగా ప్రతిరోజు రూ.600 ఇవ్వాలని డిమాండ్‌చేశారు. ఉపాధి హామీ జాబ్ కార్డు ఉన్న వారందరికీ రూ.10 ఎక్స్‌గ్రేషియా పెంచాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో రైతుకూలీ సంఘం నాయకులు జక్కులరమేశ్, కొట్టుబాబు, మామిడి నర్సయ, ఉదారి వెంకయ్య కోటయ్య, రాము పాల్గొన్నారు.



నవతెలంగాణ
యాదాద్రి భువనగిరి
3
గురువారం | మే 23, 2024 | www.navatelangana.com

మృతుని కుటుంబానికి సాయం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



మండలంలోని చీమల కొండూరు గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన బిట్కూరి మనోహర్ ఇటీవలే చనిపోగా.. అతని కుటుంబానికి యాభై కిలోల బియ్యం, ఆర్థిక సహాయాన్ని మంగ జమాల్ లక్ష్మి ఫౌండేషన్ చైర్మన్ చిన్నం శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన వంతు సహకారంగా బియ్యం అందజేసినట్లు తెలిపారు. గ్రామంలో మంగ జమాల్ లక్ష్మి ఫౌండేషన్ ద్వారా సహాయ కార్యక్రమాలు కొనసాగించనున్నట్లు తెలిపారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



భువనగిరి జిల్లా కేంద్రంలో బుధవారం స్థానిక శాసనమండలి ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని పలు వార్డులలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాకేష్‌రెడ్డిని గెలిపించవలసిందిగా ఇంటింటికి తిరిగి ప్రచార కార్యక్రమం మాజీ చైర్‌పర్సన్ ఎన్నబోయిన అంజనేయులు ఆధ్వర్యములో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు, 5వ వార్డ్ కౌన్సిలర్ ఆబోతుల కిరణ్ కుమార్, నాయకులు బబ్లూ, ఇస్మాయిల్, బర్రె రమేశ్, పట్టణ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి నాగారం సూరజలు పాల్గొన్నారు.

యథేచ్ఛగా.. రేషన్ బియ్యం అక్రమ దందా!

- జనవరి నుంచి ఇప్పటివరకు 36 కేసులు నమోదు
- రాష్ట్ర సరిహద్దులు దాటుతున్న బియ్యం
- అడ్డుకట్ట వేయలేకపోతున్న పోలీసులు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్(పీడీఎస్) బియ్యం పక్కదారి పడితే పీడీయాక్టులు నమోదు చేయాలని, ఎక్కడ కూడా అక్రమాలకు తావు లేకుండా అర్హులైన వారికి పిడిఎస్ బియ్యం అందాలని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. కానీ క్షేత్ర స్థాయిలో పరిస్థితి మాత్రం అందుకు విరుద్ధంగా ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో మిల్లర్లు, దళారులు సిండికేట్‌గా ఏర్పడి రెండు రోజులకొకసారి ఒక లారీ లోడును ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారు. ముఖ్యంగా యాదాద్రి భువనగిరి జిల్లాలోని భువనగిరి, వలిగొండ మండలాలలో రాష్ట్రంలోనే ఎక్కడ లేని విధంగా ఈ దందా కొనసాగుతుందనే ఆరోపణలు ఉన్నాయి. గత సంవత్సరం నుంచి ఇప్పటివరకు ఇక్కడ రైస్ మిల్లులో దళారుల మీద ఒక్కొక్కరిపై ఇప్పటికి 5, 6 కేసులు నమోదైనప్పటికీ, బియ్యం అక్రమ దందా యథేచ్ఛగా కొనసాగుతుంది.

యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇలా..

యాదాద్రి భువనగిరి జిల్లాలో నందనం, నాగిరెడ్డిపల్లి, ఎర్రంబెల్లి, రెడ్ల రేపాక, టేకుల సోమవారం, దాసిరెడ్డిగూడెం, నాగారం, ఆరూరు ప్రాంతాలలో రాత్రి 12 గంటల నుంచి ఉదయం 4 గంటల వరకు పీడీఎస్ బియ్యాని రైస్ మిల్లుల వద్ద, వ్యాపారుల ఇండ్ల వద్ద డంపు చేస్తారు. యాదాద్రి జిల్లాతో పాటు తిరుమలగిరి, నల్గొండ నుంచి కొన్ని ప్రాంతాల నుంచి ఇక్కడికి టూ వీలర్‌పై, ఆటోలపై గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ పది రూపాయలకు కిలో చొప్పున బియ్యాన్ని సేకరిస్తారు. సేకరించిన బియ్యాన్ని మిల్లర్లకు, దళారులకు 15 రూపాయలకు కిలో బియ్యం చొప్పున అమ్ముతారు. మిల్లర్లు, దళారులు సిండికేట్‌గా ఏర్పడి ఒక కిలో బియ్యాన్ని 30 రూపాయలకు కార్పొరేట్ వ్యాపారస్తులకు అమ్ముతారు. కాగా రెండు రోజులకు ఒకసారి ఒక లారీ లోడ్ బియ్యాన్ని జిల్లా నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కాకినాడ వరకు, రాష్ట్రంలోని పెద్ద, పెద్ద కోళ్ల ఫారాలకు గుట్టుచప్పుడు కాకుండా తరలిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. జిల్లాలో ఇప్పటివరకు ఒక్కొక్క వ్యాపారిపై ఐదు నుంచి 10 కేసులు నమోదైన ఘటనలు ఉన్నాయి. కాగా గతంలో నాగారం, రెడ్ల రేపాక గ్రామంలో బియ్యాన్ని పట్టుకున్నట్లు నమమాత్రపు కేసులతో చేతులు దులుపుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కాగా కేసులు నమోదు చేసినప్పటికీ మళ్ళీ వారే యథేచ్ఛగా ఈ దందాను కొనసాగిస్తున్నారు.



టూవీలర్లు, ఆటోలతో బియ్యం సేకరణ..

ప్రభుత్వం సబ్సిడీపై పేదలకు అందించిన బియ్యాన్ని కొంతమంది టూవీలర్, ఆటోలలపై తిరుగుతూ తిరుమలగిరి, భువనగిరి, వలిగొండ, చౌటుప్పల్, రాజపేట, తుర్కపల్లి, బొమ్మల రామారం, రామన్నపేట, ఆత్మకూరు మండలాల్లో ఇంటింటికి తిరుగుతూ పీడీఎస్ బియ్యాన్ని సేకరిస్తారు. సేకరించిన బియ్యాన్ని రాత్రి సమయాల్లో మిల్లర్లకు లేదా దళారులకు విక్రయిస్తారు. ఒక లారీలో సుమారు 200 క్వింటాళ్ల బియ్యాన్ని లోడ్ చేస్తారు. 15 రూపాయల చొప్పున 200 క్వింటాళ్ల బియ్యం కొనుగోలు చేయడానికి మూడు లక్షల రూపాయలు అవుతుంది. వాటిని దళారులు, వ్యాపారులు కిలోకు 30 రూపాయల చొప్పున సిండికేట్ వ్యాపారి ఆరు లక్షలకు విక్రయిస్తారు. ఒక లారీపై వారికి మూడు లక్షల రూపాయలు ఆదాయం వస్తుంది. కాగా నిత్యం వాహనాలను తలఖీ చేసే పోలీసులు, ఎస్ఓటి పోలీసులు ఇంత జరుగుతున్నా అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. రెవిన్యూ, పోలీస్, పౌరసరఫరాల శాఖ సివిల్ సప్లై విజిలెన్స్, ఎస్ఓటి పోలీసులు ఈ విషయంపై సరియైన నిఘా పెట్టలేకపోతున్నారనే విమర్శలు ప్రజలనుంచి వస్తున్నాయి. నిత్యం డేగ కన్నుతో పహారా కాసే పోలీసుల కన్నులు గప్పి ఈ దందా కొనసాగుతుందా ? లేదా వారికి తెలిసే జరుగుతుందా ? అనే అనుమానాలు సర్వత్ర వ్యక్తం అవుతున్నాయి.

యాదాద్రి భువనగిరి జిల్లాలో 2024 జనవరి నుంచి కేసుల వివరాలు ఇలా..

యాదాద్రి భువనగిరి పోలీసుల తనిఖీలలో 2024 జనవరి నుంచి పట్టుబడిన పీడీఎస్ బియ్యం వివరాలు ఇలా ఉన్నాయి. భువనగిరి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2 కేసులు, భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2, బీబీనగర్‌లో 1, బొమ్మలరామారంలో 2, యాదగిరిగుట్టలో 3, ఆలేరులో 3, రాజపేటలో 1, తుర్కపల్లిలో 2, చౌటుప్పల్‌లో 9, పోచంపల్లిలో 2, నారాయణపురంలో 1, వలిగొండలో 4, ఆత్మకుర్(ఎం)లో 2, అడ్డ గూడూరులో 2 కేసులు నమోదయ్యాయి. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని ఈ నాలుగు నెలల కాలంలో సుమారు 36 కేసులు నమోదయ్యాయి. నాలుగున్నర నెలల్లో 36 కేసులు నమోదు అయితే గతంలో ఎన్ని కేసులు నమోదయ్యాయో అర్థం చేసుకోవచ్చు. దీనిని బట్టి చూస్తే తనిఖీలు కొనసాగుతూనే ఉన్నాయి.. కేసులు నమోదవుతూనే ఉన్నాయి. కానీ పీడీఎస్ బియ్యం సరఫరా జరుగుతూనే ఉంది. దీనిని అడ్డుకట్ట వేసే మార్గం లేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

మా దృష్టికి రాలేదు : జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు

పీడీఎస్ బియ్యం అక్రమ దందాపై జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావును వివరణ అడగగా.. అలాంటిది ఏమీ లేదని.. తమ దృష్టికి రాలేదని, పీడీఎస్ అక్రమ సరఫరాలను గుర్తిస్తే తమకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. తాము టాస్కోఫోర్స్ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ నిబంధనలు మేరకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

పేరుకుపోయిన సమస్యల పరిష్కారాన్ని కృషి

- పలు కార్యక్రమాల్లో పాలొన్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు మున్సిపల్‌లో పేరుకుపోయిన సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తానని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తెలిపారు. ఆలేరు పురపాలక సంఘంలో బుధవారం రైల్వే అండర్ పాస్ పనులను పరిశీలించారు 3, 4, 5వ వార్డులలో ఉన్న సమస్యలను తెలుసుకొని లక్ష్మీ మోటార్ వర్క్ షోరూం వద్ద నిలిచిపోయిన డ్రైనేజీని పరిశీలించారు. అతి త్వరలో ఎలక్షన్ కోడ్ అయిపోయిన వెంటనే పట్టణ సమస్యలు తీరుస్తానని, ఐదో వార్డు బంద్రు నర్సింలు విగ్రహం పక్కకు మోరి సమస్య తెలుసుకొని, విద్యుత్ స్తంభాలు అక్కడ నుంచి షిఫ్ట్ చేయనీకి స్థానిక ఏ ఈని పిలిపించి, ఆ స్తంభాలను అక్కడ నుంచి తొలగించే పని వెంటనే చేసి, స్థూపం దగ్గరలో ఉన్న మోరి ని వెంటనే సరిచేసి పైకప్పు వేయాలని ఆదేశించారు. ఆలేరు 12 వార్డులలో ఉన్న సమస్యలు తానే దగ్గరుండి పరిష్కరించేలా పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో 4వ, వార్డు కౌన్సిలర్ సమంతా రెడ్డి, ఎంఎ ఎజాజ్, బీజాని భాస్కర్, ఎండి సలీం,ఎగ్గిడి శ్రీశైలం,వల్లెపు ఉప్పల్లయ్య, జట్ట సిద్దులు, ఎలుగల సామీ, కలకుంట్ల లోకేష్, జూకంటి సంపత్ ,జనగాం శంకరయ్య స్థానిక కాలనీకి వాసులు పాల్గొన్నారు.

దశరథకు కుటుంబానికి పరామర్శ..



స్థానిక బాదురుపేటకు చెందిన మాజీ సర్పంచ్ జంపాల దశరథ భార్య జంపాల సుజాత అనారోగ్యంతో మృతిచెందగా.. వారి కుటుంబాన్ని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరామర్శించి సుజాత ప్రతిభట్ల ప్రగాఢ సంతాపం తెలియజేశారు. తాను మృతి చెందినప్పటికీ అవయవ దానం ద్వారా మరో ఆరుగురికి పునర్జన్మనిచ్చిందన్నారని కొనియాడారు. సంతాపం తెలిపిన వారిలో ఆలేరు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎంఎ ఏజాజ్, జర్నలిస్టులు మొరిగాడి మహేష్, ఎలుగల కుమారస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్లపు ఉప్పలయ్య, బాదురుపేట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సందుల సురేష్, మైనార్టీ సెల్ టౌన్ అధ్యక్షుడు ఎండి బాబా, కురుమ సంఘం అధ్యక్షులు శ్రీశైలం పాల్గొన్నారు.

ఎల్లయ్య మృతదేహానికి నివాళులు..

పట్టణంలోని 5వ వార్డులో ఆలేటి ఎల్లయ్య అనారోగ్యంతో మృతిచెందగా.. బుధవారం ఎల్లయ్య మృత దేహానికి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఎంఎ ఏజస్, వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్, వార్డు కౌన్సిలర్ గుత్త శమంతా రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ కె సాగర్ రెడ్డి, బహదూర్ పేట్ మాజీ సర్పంచ్ కుళ్ళ నరసింహులు, బిజన భాస్కర్, వల్లెపు ఉప్పలయ్య, మల్లెల శ్రీకాంత్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లక్ష్మీ నరసింహ స్వామి జయంత్యుత్సవాలు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



యాదాద్రి జిల్లా భువనగిరి మండలంలోని నమాత్ పల్లి గ్రామంలో స్వయంభు శ్రీ సుదర్శన లక్ష్మీ నరసింహస్వామి జన్మ నక్షత్రం పురస్కరించుకొని గిరి ప్రదక్షణ నరసింహ ఉపవాసకులు బత్తిని రాములు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆలయ కమిటీ చైర్మెన్ లక్ష్మీనారాయణ గౌడ్ హాజరై గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. లక్ష్మీ నరసింహ స్వామి జయంతి ఉత్సవాలకు సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతి నక్షత్రం సందర్భంగా ప్రతినెల గిరిప్రదక్షిణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారని, పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి పవన్ కుమార్ శర్మ, భక్తులు జంగారెడ్డి, తిరుమలేష్, శ్రీను, సుదర్శన్ రెడ్డి, పాక జహంగీర్, బత్తిని వెంకటేష్, గొర్ల వైకుంఠంలు పాల్గొన్నారు.

శివాలయ పునర్ నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-గుండాల



మండలంలోని వెల్మజాల గ్రామంలో పునర్ నిర్మిస్తున్న శివాలయానికి తుర్కలశాపురం గ్రామానికి చెందిన ఉప్పుల రాము యాదవ్ (పెద్దగొల్ల) యాభై ఒక్క వేల రూపాయలను విరాళంగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తులు సమిష్టిగా పురాతన ఆలయాలను పునర్ నిర్మించుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్ దాస ప్రసాద్, మాజీ సర్పంచ్ సంగి బాలకృష్ణ గ్రామస్తులు సంగి భాస్కర్, అనంతుల రామచంద్రయ్య, వల్లపురెడ్డి నర్సిరెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రేమేందర్ రెడ్డిని గెలిపించాలంటూ ప్రచారం

నవతెలంగాణ-రామన్నపేట

నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బుధవారం మండల కేంద్రంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, బిజెపి నాయకులు బాబురావు ఆధ్వర్యంలో స్థానిక పట్టభద్రులను కలుసుకొని ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగుల కోసం కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, అందుకుగాను బిజెపి అభ్యర్థిని గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది కాంపాటి యాదగిరి, బిజెపి జిల్లా కార్యదర్శి మండల వెంకన్న, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు బండ మధుకర్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు పల్లపు దుర్గయ్య, బిజెపి నాయకులు గురుకు సైదులు, నూకల శంకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

నవతెలంగాణ-రాజాపేట

మండలంలోని ఐకెపి సెంటర్లలో ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం, సీపీఐ ఆధ్వర్యంలో రాజపేట తహసీల్దార్‌కి బుధవారం వినతి పత్రం అందజేసారు. రైతులకు బోనస్‌గా ఇస్తానన్న రూ.500లను తక్షణమే ఇవ్వాలని, రైతుల రుణమాఫీ చేయాలని సబ్సిడీ ధరలపైన విత్తనాలు క్రిమిసంహారక మందులు సప్లై చేయాలని నకిలీ మందులు విక్రయించే దుకాణాలపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి కొల్లూరి రాజయ్య, రాజపేట మండలం కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి చిగుళ్ల లింగం పాల్గొని వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఒగ్గు కరుణాకరు మూల పోశయ్య దస్తగిరి, కర్ణాటక సోమిరెడ్డి, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్‌కు ఘన సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

పట్టభద్రుల ఎన్నికల సందర్భాన్ని పురస్కరించుకొని ఆలేరు నియోజకవర్గం బీజేపీ నాయకులు రాజ్యసభ సభ్యులు డి లక్ష్మన్‌ని మాజీ ఎంపీ భూర నరసయ్య మర్యాదపూర్వకంగా బుధవారం కలుసుకున్నారు. ఈ సందర్భంగా శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలేర్ నియోజకవర్గ ఇన్చార్జి చిరిగ శ్రీనివాస్ ,పట్టణ అధ్యక్షులు నంద గంగేష్, ఎలగందుల రమేష్, ఎలుగల వెంకటేష్, రాజు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు వేగంగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ హనుమంతు కె జెండగే

నవతెలంగాణ-తుర్కపల్లి



ధాన్యం కొనుగోళ్లను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కె జెండగే అధికారులకు సూచించారు. బుధవారం మండలంలోని ముల్కలపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పాక్స్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి కొనుగోళ్లను పరిశిలించారు. ధాన్యం తూకం పూర్తయినందున కేంద్రంలో కొనుగోళ్లను పూర్తి చేయాలని, కావలసిన లారీలను తీసుకొని ధాన్యం మిల్లులకు తరలించాలని ఆదేశించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ ప్యాక్స్ కేంద్రాన్ని సందర్శించి కొనుగోళ్లను పరిశీలించి రైతులతో మాట్లాడారు. వర్షాలు రానున్నందున రెండు రోజుల్లో ఈ కేంద్రంలో కొనుగోళ్లుపూర్తి చేసుకోవాలని, కొనుగోళ్ల పూర్తయిన కేంద్రాలలోని హమాలీలను అదనంగా ఏర్పాటు చేసుకొని పూర్తి చేయాలని, ధాన్యం నాణ్యతా సరిగా వుండేలా చూడాలని, ట్యాబ్ ఎంట్రీలు పూర్తి చేసి రైతుల ఖాతాలలో సకాలంలో డబ్బులు జమ అయ్యేలా చూడాలని ఆదేశించారు.వెంట సివిల్ సప్లయ్ జిల్లా మేనేజరు గోపీకృష్ణ, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాసరెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ శ్యాంసుందర్, తహశీల్దారు దేశ్యానాయక్ తదితరులు ఉన్నారు.

ఫీజుల నియంత్రణ చట్టం తేవాలి

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి



నవతెలంగాణ-భువనగిరి

ప్రయివేటు విద్యాసంస్థల్లో ఫీజులు నియంత్ర చట్టం తేవాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి డిమాండ్ చేశారు. గురువారం భువనగిరి జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవనంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు చింతల శివ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రయివేటు విద్యాసంస్థలో అధిక ఫీజులు వసూలు చేస్తూ ఇష్టానుసారంగా ఫీజులు పెంచుకుంటూ పర్మిషన్ లేకుండా విద్యాసంస్థల్ని నడుపుతున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని, ఫీజుల నియంత్రణ చట్టం తేవాలని, పర్మిషన్ లేకుండా ఇష్టానుసారంగా ఫీజులు పెంచుకుంటూ అమాయక ప్రజల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యాసంస్థలు జిల్లాలో నడుపుతున్నారని డిమాండ్ చేశారు. ప్రైవేటు, కార్పొరేటు ఫీజులను నియంత్రించాలని, పర్మిషన్ లేని విద్యా సంస్థలను మూసివేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈనెల 24, 25 తేదీలలో రాష్ట్ర వ్యాప్తంగా రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి విద్యార్థి, ప్రజా సంఘాల నాయకులు ప్రముఖ విద్యావంతులు, ప్రొఫెసర్లు హాజరై ఫీజుల నియంత్రణ చట్టం తేవాలన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యారంగాన్ని పట్టించుకోకుండా కాలయాపన చేసి, విద్యారంగాన్ని భ్రష్టు పట్టించి, కార్పొరేట్లకు అప్పజెప్పిందన్నారు. ఈ ప్రభుత్వమైన విద్యారంగంపై దృష్టి పెట్టి ,ప్రకటనలకు కాకుండా ఆచరణలో ఉండాలని ఎస్ఎఫ్ఐగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి మల్లేశం, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, జిల్లా సహాయ కార్యదర్శి వేముల నాగరాజు, ఈర్ల రాహుల్, ఉపాధ్యక్షులు కాసుల నరేష్, జిల్లా కమిటీ సభ్యులు బుగ్గ ఉదయ్ పాల్గొన్నారు.

జూన్-1 లోపు ధాన్యం కొనుగోళ్లు పూర్తి

- యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ బేన్ షాలోమ్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



జూన్ 1వ తేదీలోగా ధాన్యం కొనుగోళ్లను పూర్తి చేస్తామని జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు పి బెన్షాలోమ్ తెలిపారు. బుధవారం ఆయన జిల్లాలో ధాన్యం కొనుగోళ్లపై మాట్లాడుతూ జిల్లాలో 323 ధాన్యం కొనుగోళ్ల ఏర్పాటు ద్వారా ఇప్పటి వరకు 2 లక్షల 82 వేల 330 మెటిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు. 77 సెంటర్లలో ధాన్యం కొనుగోళ్ల పూర్తి అయి మూసి వేయగా, మిగతా 246 కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రతి రోజూ 320 లారీలు మిల్లులకు ధాన్యం తరలిస్తున్నాయని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లకు ఇబ్బంది లేకుండా హన్మకొండ జిల్లాకు పది వేల మెట్రిక్ టన్నులు, జనగాం జిల్లాకు 40 వేల మెట్రిక్ టన్నులు, రంగారెడ్డి జిల్లాకు పది వేల మెట్రిక్ టన్నులు, నల్లగొండ జిల్లాకు 15 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం అక్కడి మిల్లులకు పంపిస్తున్నట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు పూర్తయిన కేంద్రాలలోని హమాలీలను ఇతర కేంద్రాలకు పంపించి ధాన్యం త్వరగా మిల్లులకు తరలిస్తున్నట్లు తెలిపారు. జిల్లా సహకార శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, జిల్లా వ్యవసాయ శాఖ, మండల స్పెషల్ ఆఫీసర్లు, టీముల పర్యవేక్షణలో కొనుగోళ్ల వేగంగా జరుగుతున్నాయని, వ్యవసాయ అధికారులు ధాన్యం నాణ్యతలను పరీక్షించి గ్రేడింగ్ సర్టిఫికెట్స్ ఇవ్వాలని, నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై చర్యలు తీసుకుంటామని, అదే విధంగా రైతులు నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకొచ్చేలా అవగాహన కలిగించాలని తెలిపారు. 400 మెట్రిక్ టన్నుల తడిసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించామని, కొనుగోలు కేంద్రాలలో 4 వేల టార్పాలిన్స్ అందుబాటులో వున్నాయని, మరో వెయ్యి టార్పాలిన్స్ పంపిస్తామని, గన్నీ బ్యాగుల కొరత లేదని, మిల్లర్లతో తరచూ సమావేశమై అన్లోడింగ్ సమస్యలు రావద్దని, ట్రక్స్ త్వరగా పంపాలని, అవసరమైతే ప్రయివేటు గోదాములలో స్టోరేజీ ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించడం జరిగిందని, జిల్లాలో ఇంకా 60 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం లిఫ్ట్ చేయాల్సి ఉందని, జూన్ ఒకటవ తేదీ లోగా ధాన్యం కొనుగోళ్లను పూర్తి చేస్తామని తెలిపారు.

రైతులకు అందుబాటులో విత్తనాలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో వరి ధాన్యం సన్న రకం, దొడ్డురకం విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవో ఇందూరి వెంకట్ రెడ్డి ఆలేరు మండల కేంద్రంలో బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీపీటీ 5204 రకం, 25 కేజీల బ్యాగు రూ.1,030 రూపాయలని, ఎంటియు 1010 రకమ్ 25 కేజీలు 988 రూపాయలకు విత్తనాల రైతులకు అందుబాటులో ఉన్నాయన్నారు. కొనుగోలుకు వచ్చు ప్రతి రైతు ఆధార్ కార్డు జిరాక్స్, భూమి పాసుబుక్ జిరాక్స్ వెంట తీసుకురావాలన్నారు.

తీన్మార్ మల్లన్నను మెజార్టీతో గెలిపించాలి

- యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేశెట్టి చంద్రశేఖర్

నవతెలంగాణ-బొమ్మలరామారం



ఈ నెల 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేశెట్టి చంద్రశేఖర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. త్వరలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అత్యధిక మెజార్టీ సాధిస్తారని అన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి పట్టభద్రులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సమన్వయం చేసి ఉప ఎన్నికలో తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలతో పాటు నిరుద్యోగులకు కల్పించే ఉద్యోగ భృతిని తెలియజేసి ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నర్సిరెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రామిడి శ్రవణ్ ప్రసాద్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



రామన్నపేట: కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని తీన్మార్ మల్లన్న టీం బుధవారం ప్రచారం నిర్వహించారు. రామన్నపేట మండల కన్వీనర్, యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ సభ్యులు కళ్ళెం ఉపేందర్ స్థానిక ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల, తహసీల్దార్, మండల ప్రజా పరిషత్ ప్రభుత్వ కార్యాలయలలో పనిచేసే ఉద్యోగులను, స్థానిక పట్టబద్రులను బుధవారం కలుసుకొని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్ట కాలంలో సామాన్య ప్రజలను, విద్యార్థులను అన్ని విధాలా ఆదుకున్న ప్రజా సేవకుడు తీన్మార్ మాల్లన్న అని ఆయన అన్నారు. తనకున్న యావదాస్తిని సైతం ప్రభుత్వంకు ఇచ్చిన ఏకైక నాయకుడు మల్లన్న మాత్రమేనన్నారు. నిరుద్యోగులకు ప్రభుత్వ పరంగా ఉద్యోగాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో నేరుగా మాట్లాడి చొరవ తీసుకుంటాడని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారం కోసం పట్ట బద్రులైన విద్యార్థులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ప్రభుత్వ, ప్రయివేటు సంస్థల్లో పనిచేసే పట్టభద్రులందరు కలిసి తీన్మార్ మల్లన్నకు ఒకటో ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం మండల కమిటీ సభ్యులు కాకి శ్రీకాంత్, కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మేడే ఉత్సవాలు

నవతెలంగాణ-రామన్నపేట

తెలంగాణా స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఎలక్ట్రిక్ సబ్ డివిజన్‌లో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు యాదగిరి, జిల్లా సెక్రెటరీ అమర్నాథ్ మాట్లాడుతూ ఉద్యోగులు, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం 1104 యునియన్ నిరంతరం కృషి చేస్తున్నదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియాన్ చౌటుప్పల్ డివిజన్ అధ్యక్షులు అల్లె రమేష్, చౌటుప్పల్ డివిజన్ సెక్రెటరీ సోమేశ్వర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సురేందర్ రెడ్డి, అడిషనల్ సెక్రటరీ అశోక్, జాయింట్ సెక్రటరీ యాదయ్య, జిల్లా అదనపు కార్యదర్శి తిరుమలయ్య, డిస్కం లీడర్ శ్రీధర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమేష్ రెడ్డి, భువనగిరి డివిజన్ అధ్యక్షలు షకీల్ బేగ్, రామన్నపేట సబ్ డివిజన్ లీడర్ మల్లయ్య, రామన్నపేట సెకన్ లీడర్ వేణు, వలిగొండ సెక్షన్ లీడర్ రాములు, జాకీర్ హుస్సేన్, మదార్, క్రిష్ణ, శ్రీను, ప్రభాకర్, సురేష్, నరసింహ మహేష్, సైదులు, గోపాల్, రవీందర్, సత్యనారాయణ, స్వామి, వెంకన్న, హరిబాబు, యాదయ్య, దేవేందర్, క్రిష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు సాయం

నవతెలంగాణ-రాజపేట

మండల కేంద్రంలో ఇటీవల గొల్లపల్లి సత్తయ్య మరణించగా బుధవారం రేగు సిద్దులు మృతుని కుటుంబానికి యాభై కిలోల బియ్యాన్ని అందజేసి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎండి జానీ, గజ్జల రాజు, సంగేం వేణు, గుర్రం శ్రవణ్, సిరిపంగ మహేష్, ఎండి ఘోరేమియా, కుటుంబ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేగు సిద్దులును పలువురు అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. రాజపేట మండల కేంద్రంలో మృతుల కుటుంబాలకు మనో ధైర్యాన్ని కల్పించి ఆర్థికంగా లేక బియ్యం అందించి సాయం చేస్తున్న రేగు సిద్దులు సేవలు వెలకట్టలేనివని గ్రామస్తులు తెలిపారు.

అలాగే.. మండలంలోని బేగంపేట గ్రామంలో మంత్రాల సుమన్ ఆధ్వర్యంలో బుధవారం ఇటీవల మరణించిన నీల మల్లమ్మ కుటుంబానికి యాభై కిలోల బియ్యం అందజేసి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మంత్రాల సుమన్, గౌడ వినయ్, గడ్డమీది మహేష్, చిగుర్ల గణేష, దేవనపల్లి గణేష్, గౌడల్లి రాజేష్ కుమార్, ఇండ్ల స్వామి, నీల బాలయ్య, నీల కనకయ్య, పులి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

కంఠమహేశ్వర స్వామి గుడిలో చోరీ



నవతెలంగాణ-మోతె

మండలపరిధిలోని రాఘవపురంలో గ్రామంలో ఉన్న కంఠమహేశ్వర స్వామి గుడిలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడిన విషయం బుధవారం వెలుగులోకొచ్చింది.చోరీ ఎప్పుడు జరిగిందో తెలియడం లేదని గ్రామపెద్దలు పేర్కొంటున్నారు.దేవాలయం ముందున్న గేటు గర్భగుడికున్న గేటుతాళాలు పగులగొట్టి హుండీ కింది నుంచి లేపి అందులో ఉన్న కొంత సొమ్ము చోరీకి పాల్పడినట్లు గౌడ పెద్దలు తెలుపుతున్నారు.బుధవారం వచ్చి చూడగా చోరీ జరిగినట్లు నిర్ధారణకు వచ్చారు.ఈ సంఘటనను పరిశీలించిన వారిలో గౌడ సంఘం ముస్తాదారి బట్టిపల్లి నాగమల్లయ్య, జలగం తిరుపతయ్య,మండవ శ్రీను, బొడ్డు వెంకన్న, కోల ఉపేందర్,కారింగుల జానయ్య ఉన్నారు.

కాంగ్రెస్ మండల సేవాదళ్ అధ్యక్షునిగా వల్లపు రమేశ్



నవతెలంగాణ-మద్దిరాల

కాంగ్రెస్ మండల సేవాదళ్ అధ్యక్షునిగా వల్లపు రమేశ్‌ను ఎన్నుకున్నామని ఆ పార్టీ మండలఅధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు తెలిపారు.బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పార్టీ అధినాయకత్వం ఇచ్చిన పదవిని సద్వినియోగం చేసుకొని పార్టీ పటిష్టతకు కృషి చేయాలని సూచించారు.రమేశ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో పదవి ఇచ్చిన కాంగ్రెస్ అధినాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

ప్రతిష్టాత్మకంగా ఎమ్మెల్సీ ఎన్నిక

- ఊపందుకున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ పోరు
- సిట్టింగ్ స్థానం కైవసం కోసం బీఆర్ఎస్ పాట్లు
- గెలిచి తీరుతామంటున్న కాంగ్రెస్
- సైలెంట్ ఓట్లు తమకే అంటున్న బీజేపీ
- ప్రచారానికి మూడు రోజులే గడువు
- 27 న జరుగనున్న పోలింగ్
- కలిసొచ్చేదెవరికో

నవతెలంగాణ-సూర్యాపేట

వరంగల్,ఖమ్మం,నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికను సైతం కాంగ్రెస్,బీఆర్ఎస్,బీజేపీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి.దీంతో ఈ ఎన్నికలో గెలిచేందుకుగాను ఆయా పార్టీలు ఉమ్మడి నల్గొండ జిల్లాలో విస్తృత ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. ఈ క్రమంలో ఇటీవల లోక్‌సభ ఎన్నికలు ముగిసిన విషయం తెల్సిందే.ఈ ఎన్నికల నుండి తెరుకునేలోపే ఎమ్మెల్సీ ఎన్నికకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసింది.దీంతో ప్రధాన పార్టీలు తమ తమ అభ్యర్థులతో ప్రచార రణరంగంలోకి దిగాయి.ఇందులో భాగంగానే మెజార్టీ సీట్ల గెలుపు పైన మూడు ప్రధాన పార్టీలు భారీ అంచనాలతో ఉన్నాయి. ఇదే సమయంలో బీఆర్ఎస్ తన సిట్టింగ్ సీటు నిలబెట్టుకొనే ప్రయత్నం చేస్తోంది.కాగా ఇక్కడ గెలుపును కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అదేవిధంగా బీజేపీ కూడా గట్టిపోటీని ఇస్తుంది.ఇదే సమయంలో ఈ ఎన్నికవేళ కీలకపరిణామలు చోటు చేసుకుంటున్నాయి.

ఆసక్తికర పోరు...

వరంగల్,ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి జరుగుతున్న ఎన్నిక ఆసక్తికరంగా మారుతోంది. 2021లో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి విజయం సాధించారు. అయితే గతేడాది డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ



ఎన్నికల్లో జనగామ ఎమ్మెల్యేగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలిచిన విషయం తెల్సిందే. దీంతో ఆయన తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయడంతో ఇక్కడ ఉపఎన్నిక అనివార్యమైంది. మొత్తం 52 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు.కాంగ్రెస్ నుంచి తీన్మార్‌మల్లన్న, బీఆర్ఎస్ నుంచి ఏనుగుల రాకేష్‌రెడ్డి,బీజేపీ నుంచి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి పోటీ చేస్తున్నారు. ప్రచారానికి మూడు రోజులు గడువు మాత్రమే ఉండడంతో అభ్యర్థులతో పాటు వారి తరపున కీలకనేతలు బరిలోకి దిగారు.

మూడు పార్టీల ప్రచారం...

గత ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన తీన్మార్ మల్లన్న రెండోస్థానంలో నిలిచిన విషయం తెల్సిందే.కాగా ఈసారి ఆయన కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్నారు.దీంతో తీన్మార్ మల్లన్న గెలుపు కోసం ఉమ్మడి జిల్లాల మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కొండా సురేఖ, సీతక్కతో పాటు మాజీ మంత్రులు జానారెడ్డి, రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, టూరిజం శాఖ చైర్మెన్ పటేల్ రమేశ్‌రెడ్డి,కాంగ్రెస్ఎమ్మెల్యేలు,కీలకనేతలు ప్రచారం సాగిస్తున్నారు.కాగా సీపీఐఎం అభ్యర్థి తీన్మార్‌మల్లన్నకు మద్దతు పలుకుతూ కాంగ్రెస్‌తో ప్రచారంలో పాల్గొంటుంది. ఇందులో భాగంగా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటిరంగారెడ్డి, మల్లు లక్ష్మీ, జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డిలతో పాటు క్యాడర్ మొత్తం అభ్యర్థి గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు.కాగా పట్టభద్రుల నియోజకవర్గం ఏర్పాటైన ప్పటినుంచి వరుసగా గెలుస్తూ వచ్చిన బీఆర్ఎస్ ఈ ఎన్నికలోనూ సీటును నిలబెట్టుకునేందుకు ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగా పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి గెలుపు కోసం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రంగంలోకి దిగారు. అదేవిధంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మాజీమంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి అభ్యర్థి రాకేశ్‌రెడ్డి గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు.కాగా ఈ సీటును దక్కించుకోవడం ద్వారా ప్రశ్నించే ప్రతిపక్షంగా తాము పనిచేస్తామని బీఆర్ఎస్ నేతలు దీమా వ్యక్తం చేస్తున్నారు.ఇదిలావుండగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, బీజేపీ నేత ఈటెల రాజేందర్‌లతో పాటు ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని నేతలు అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి గెలుపునకు శ్రమిస్తున్నారు.గ్రాడ్యుయేట్స్‌ను తమ వైపు తిప్పుకునేందుకు కిషన్‌రెడ్డి వరంగల్, యాదాద్రి జిల్లాలో ప్రచారం చేశారు. ప్రత్యర్థులకంటే మెరుగ్గా పోరాడి మొదటి ప్రాధాన్యత ఓట్లు సాధించాలనే పట్టుదలతో బీజేపీ నాయకులు ప్రచారం సాగిస్తున్నారు.పట్టభద్రుల స్థానంలో తమ అభ్యర్థి ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతున్నారు.మూడు జిల్లాల పట్టభద్రులు డిసైడ్ చేసే ఎన్నిక కావడంతో మూడు పార్టీలకు ఈ ఎన్నికను



ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి. ఇక్కడ గెలుపుపై మూడు ప్రధాన పార్టీలకు సవాల్‌గా నిలుస్తోంది. దీంతో ఎన్నికల ఫలితంపై ఉత్కంఠ పెరుగుతోంది.కాగా ఈ నెల 27న పోలింగ్ జరుగనుంది.

ఒక్క అవకాశం ఇచ్చి ఎమ్మెల్సీగా గెలిపించండి

- ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి ఐతగోని రాఘవేంద్రగౌడ్

నవతెలంగాణ-చౌటుప్పల్



తెలంగాణ రాష్ట్రంలో పదేండ్లుగా పట్టి పీడిస్తున్న నిరుద్యోగ సమస్య పరిష్కారం కావాలంటే నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఉప ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు ఒక్కసారి అవకాశం ఇచ్చి గెలిపించాలని ఐతగోని రాఘవేంద్రగౌడ్ కోరారు. బుధవారం చౌటుప్పల్, తంగడపల్లి గ్రామాల్లో తనను గెలిపించాలని కోరుతూ పట్టభద్రులను కలిసి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అవకాశవాదంగా ఉద్యోగాల పేరుతో రాజకీయ పార్టీలు నిరుద్యోగులను నిలువునా మోసం చేస్తున్నాయన్నారు. ప్రలోభాలకు లొంగకుండా ఓట్లు వేస్తే మార్పు తప్పకుండా వస్తుందన్నారు. 16 సంవత్సరాల కాలంలో జర్నలిస్టుగా ప్రజా సమస్యలపై గళమెత్తుతూ పనిచేస్తున్నట్టు తెలిపారు. ఈ నెల 27న జరిగే పట్టభద్రుల ఉప ఎన్నికల్లో 20వ నెంబర్‌కు మొదటి ప్రాధాన్యత ఇచ్చి తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐతగోని నర్సింహ, నిమ్మల స్వామి, బోరెం నవీన్‌రెడ్డి, ఐతగోని విష్ణు, ప్రవీణ్, శ్రీనివాస్, రాకేశ్, జయంత్, ఉమేశ్, సాయి, శివ, డాక్టర్ విద్యారాణి పాల్గొన్నారు.


ఎంచుకున్న లక్ష్యం కోసం ప్రణాళికాబద్ధంగా చదవాలి



నవతెలంగాణ-కోదాడరూరల్

ఎంచుకున్న లక్ష్యం కోసం ప్రణాళిబద్ధంగా చదవాలని నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సత్యనారాయణ అన్నారు. బుధవారం పట్టణం లోని ఆస్క్ ఆధ్వర్యంలో నిర్వహి ంచే ఉచితపాలిటెక్నిక్ కోచింగ్ ముగింపు సమావేశానికి ముఖ్యఅతిథిగా మాట్లాడారు. విద్యార్థులు ఈ దశలోనే ఒక ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని బాగా కష్టపడి చదివితేనే ఈ పోటీ ప్రపంచంలో ఉన్నతస్థానానికి చేరుకోగలుగుతారన్నారు.ఆస్క్ ఆధ్వర్యంలో ఈ కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేసి 12 ఏండ్లుగా బడుగు, బలహీనవర్గాల విద్యార్థులకు ఈ కోచింగ్ సెంటర్ ద్వారా విద్యను అందించడం చాలా అభినందనీయమన్నారు.ఆస్క్ అధ్యక్షులు బల్గూరి స్నేహ దుర్గయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆ సంస్థ వ్యవస్థాపకులు బల్గూరి దుర్గయ్య,ప్రధాన కార్యదర్శి మాతంగి ప్రభాకర్‌రావు, కోర్స్ డైరెక్టర్ యలమర్తిశౌరి, బొడ్డు హుస్సేన్, పిడమర్తి వెంకటేశ్వర్లు , నందిపాటి సైదులు, అమరబోయిన వెంకటరత్నం, కోర్స్ కో-ఆర్డినేటర్ గంధంబుచ్చారావు, చెరుకుపల్లి కిరణ్,కన్నయ్య,షరీఫ్, నటరాజ్, త్రివేణి , శ్రీకాంత్ పాల్గొన్నారు.

వ్యవసాయ విస్తరణ అధికారుల తిప్పలు



- 18 నెలలుగా అందని నిర్వహణ బిల్లులు

నవతెలంగాణ-మోటకొండూర్

ప్రభుత్వ అలసత్వంతో వ్యవసాయ విస్తరణ అధికారులకు తిప్పలు తప్పడం లేదని వారు వాపోతున్నారు. రైతువేదిక నిర్వహణకు, రైతు సమన్వయ సభలకు ప్రభుత్వం నుండి బిల్లులు అందక సొంత డబ్బును ఖర్చు చేసి అప్పులపాలౌతున్నారు. ప్రభుత్వం నిర్వహించవలసిన రైతు వేదికలను, రైతు సమన్వయ సభలను మరియు క్షేత్రస్థాయి అధికారుల మీటింగ్‌లను వ్యవసాయ విస్తరణ అధికారులే నిర్వహిస్తున్నారు. గత 18 నెలలుగా నిర్వహణకు చేసిన ఖర్చు మొత్తాన్ని ప్రతినెలా బిల్లుల రూపంలో సమర్పించినా.. ప్రభుత్వం నుండి మాత్రం ఒక్క రూపాయి కూడా రావడం లేదంటున్నారు. మండల స్థాయిలో ఒక్క ప్రభుత్వ వాహనం లేకున్నా సొంత వాహనాలు ఉపయోగిస్తున్నామని, రైతుల వివరాలు, పంటల వివరాలు, రైతు బంధు సమాచారాన్ని పొందుపరచటం కొరకు సరైన పరికరాలు లేక ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. ఇటువంటి ఉద్యోగులపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహించకూడదని కోరుతున్నారు.

సంవత్సరంలో మొదట వ్యవసాయ భూములను పరిశీలించడం, వాటికి అనుకూలించే పంటలను రైతులకు సూచించడం, కల్తీ ఎరువులను, తరువాత కల్తీ విత్తనాలను గుర్తించి వాటిని నివారించడం, రైతులు విత్తనాలు నాటిన తరువాత వాటికి కలిగే చీడ పీడలను గుర్తించి తగిన ఎరువులను సూచించడం ఈ లోపు రైతుబందును రైతుల ఖాతాలలో జమచేయడం, కొత్త రైతుబందు అర్హులను ఎంపిక చేయడం, తిరిగి పంట చేతికొస్తున్న సమయంలో వాటికి ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో రైతులకు వివరించడం, ఈ మధ్యలో ప్రకృతి అనుకూలించని సమయంలో పంట నష్టం జరిగితే జాబితాను సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించడం, పంట బీమా మరియు రైతు బీమాకు అర్హులను ఎంపిక చేయడం, చివరికి రైతులు పండించిన పంటను వ్యవసాయ మార్కెట్లలో నాణ్యతను పరిశీలించి ప్రభుత్వ కొనుగోళ్లను నిర్వహించడం ఇలా ఒక్కరోజు కూడా విరామం లేకుండా అహర్నిశలు తాము కష్టపడుతున్నామని అయినా ప్రభుత్వం గుర్తించడం లేదని వాపోతున్నారు. మండలానికి ఒక ప్రభుత్వ వాహనాన్ని ఏర్పాటు చేసి ఉద్యోగుల సంరక్షణకు ప్రభుత్వం కృషిచేయాలని కోరుతున్నారు. అలాగే ఎక్కువగా క్షేత్ర స్థాయిలో తిరిగేది వ్యవసాయ విస్తరణ అధికారులే కాబట్టి వారి నెల రవాణా ఖర్చులను కనీసం రూ.6 వేలు ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

కురుమలు సంఘటిత శక్తిగా ఎదగాలి

- కురుమ సంఘం మండల అధ్యక్షుడు వస్పరి సుధాకర్

నవతెలంగాణ-రాజపేట



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కురుమలు పార్టీలకు అతీతంగా సంఘటిత శక్తిగా ఎదగాలని కురుమ సంఘం మండల అధ్యక్షుడు వస్పరి సుధాకర్ పిలుపునిచ్చారు. బుధవారం రాజపేట మండల కేంద్రంలో జరిగిన కురుమ సంఘం మండల విస్తృతస్థాయి సమావేశంలో బీసీ నేత జూకంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కురుమలు రాజ్యాధికార సాధనకు దొడ్డి కొమరయ్య వారసత్వాన్ని పునికి పుచ్చుకొని ముందుకు సాగాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కురుమలకు జనాభా దామాషా ప్రకారం టికెట్లు కేటాయించాలని అన్ని రాజకీయ పక్షాలకు విజ్ఞప్తి చేశారు. గొర్రెల కాపరులకు కేటాయించిన భూములు కబ్జాకు గురవుతున్న నేపథ్యంలో వాటిని పరిరక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. బీసీ కుల గణన చేపట్టి బీసీ రిజర్వేషన్ల పెంచుటకు కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ నేతలు మీస బాల మల్లయ్య, పోసుగొండ రాములు, గవ్వల సిద్ధేశ్వర్, రేగు సిద్దులు, బాల్ద శ్రీకాంత్, కాకళ్ళ ఉపేందర్, దయ్యాల శ్రీనివాస్, ఎమ్మ శ్రీను, యాదగిరి, పర్వతాలు, వెంకటేష్, తదితర నేతలు పాల్గొన్నారు.

ఆదరాభిమానాలను పంచిన కర్మభూమి

- నల్లగొండను ఎప్పటికీ మరువలేను
- వీడ్కోల సభలో ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి

నవతెలంగాణ-నార్కట్ పల్లి



ఆదరణ, ప్రేమాభిమానాలు పంచిన కర్మభూమి నల్లగొండను ఎప్పటికీ మరువలేనని, ఎప్పటికీ గుర్తుండిపోతాయన్నారు. ఎంజీయూ ఉపకులపతి ఆచార్య గోపాల్‌రెడ్డి అన్నారు. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఉప కులపతిగా అభివృద్ధి పదంలో నడిపి పదవీ కాలాన్ని పూర్తి చేసుకున్న ఆచార్య గోపాల్ రెడ్డికి సిబ్బంది కళాశాలల యాజమాన్యాలు ఘనంగా వీడ్కోలు పలికారు. ఆర్ట్స్ కళాశాల సెమినార్ హాల్లో బుధవారం జరిగిన వీడ్కోల సమావేశంలో సిబ్బంది కళాశాలల యాజమాన్యాలు ఆచార్య గోపాల్ రెడ్డితో ఉన్న అనుబంధాన్ని వారి సేవలను కొనియాడారు. అనంతరం గోపాల్ రెడ్డి దంపతులకు ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండతో తన అనుభవాన్ని పంచుకున్నారు, పీజీ సెంటర్ అధ్యాపకుడిగా ప్రారంభించిన తన ప్రస్థానం అత్యున్నత అకాడమిక్ పదవి అయినా, ఉపకులపతి సైతం నల్లగొండతోనే ముడి పడటం యాదృచ్ఛికం అత్యంత అదృష్టంగా భావిస్తా అన్నారు. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం అభివృద్ధికి అన్ని సానుకూలతలు ఉన్నట్లు, సిబ్బంది కొరత అధిగమించి కొత్త కోర్సులను ఏర్పాటు చేయడం ద్వారా రాష్ట్రంలోనే ఉన్నత విద్యలో అగ్రగామిగా నిలవచ్చునన్నారు. తన ప్రస్థానంలో జరిగిన నాక్ ర్యాంకు అప్‌గ్రేడేషన్ , నూతన భవనాల ప్రారంభం, స్నాతకోత్సవం, అధ్యాపకుల కెరీర్ అడ్వాన్స్మెంట్ తదితర నిర్ణయాల్లో సిబ్బంది పాలకమండలి సభ్యుల చొరవ సహాయ సహకారాలు మరువలేని అన్నారు. ఈ మూడేళ్ల పదవి కాలంలో తనకు సహకరించిన సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఓఎస్ డి ఆచార్య కొప్పుల అంజిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి, ఎంవి గోన రెడ్డి, కృష్ణారెడ్డి, కంట్రోలర్ డా జి ఉపేందర్ రెడ్డి, దోమల రమేష్, ప్రేమ్ సాగర్ మద్దిలేటి, అరుణప్రియ, సుధారాణి, మిరియాల రమేష్, డా వై ప్రశాంతి, ఆకుల రవి, సూర్యనారాయణ రెడ్డి, రేఖ, అన్నపూర్ణ, తదితర అధ్యాపకులు, విద్యార్థులు, నేషనల్ ఎలక్షన్ వాచ్ ప్రెసిడెంట్ డా బొమ్మరబోయిన కేశవులు పాల్గొన్నారు.

చనిపోతూ ఆరుగురికి పునర్జన్మనిచ్చిన మహిళ



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పురపాలక సంఘంలోని బహదూర్‌పేటకి చెందిన జంపాల సుజాత, మాజీ సర్పంచ్ జంపాల దశరథ భార్య, అనారోగ్యం కారణంగా సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం తుది శ్వాస విడిచారు. ఆమె చనిపోతూ కూడా తన అవయవాలను దానం చేసి మరో ఆరుగురికి పునర్జన్మనిచ్చారు. తన గొప్ప మనస్సు చూసి ఆలేరు వాసులు కన్నీరు మున్నీరయ్యారు. అవయవదాన నిర్ణయాన్ని పలువురు స్వాగతిస్తూ అభినందించారు.

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో వ్యక్తికి గాయాలు

నవతెలంగాణ-గుండాల



మండల కేంద్రంలోని ఎస్సీ కాలనిలో విద్యుత్ అధికారులు విధుల్లో వుండి ఓ ప్రయివేట్ వ్యక్తిని విద్యుత్ స్తంభం ఎక్కించి పనులు చేయిస్తుండగా విద్యుత్‌షాక్‌తో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో మంగళవారం రాత్రి నుండి విద్యుత్ సరఫరా లేకపోవడంతో బుధవారం ఉదయం విద్యుత్ జూనియర్ లైన్మెన్ బాలకృష్ణ, కట్టర్ మధు విధుల్లో వుండి ఎల్‌సీ తీసుకోకుండానే గుండాల యువకుడు అన్నెపర్తి ప్రవీణ్‌ని విద్యుత్ స్తంభాన్ని ఎక్కించి విద్యుత్ లైన్‌ను సరి చేస్తుండగా అకస్మాత్తుగా విద్యుత్ సరఫరా కావడంతో విద్యుత్ ప్రమాదంతో ప్రవీణ్‌కి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే గాయపడిన అతన్ని ఆస్పత్రికి తరలించారు. బాధిత కుటుంబ సభ్యులు సబ్ స్టేషన్ ఆపరేటర్‌ని విద్యుత్ కార్యాలయంలో వేసి, సబ్ స్టేషన్‌కి తాళం వేశారు. భాదితుడికి న్యాయం చేయాలంటూ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు సబ్ స్టేషన్ వద్ద ధర్నాకు దిగారు. దీంతో మోత్కూరు ఏడీఈ బాలు నాయక్ సబ్ స్టేషన్ వద్దకు వచ్చి బాధితుడికి వైద్య ఖర్చులు నిమిత్తం తనవంతు ఆర్థిక సాయం అందజేస్తానని, ఈ ఘటనపై విచారణ చేస్తానని విద్యుత్ అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఇప్పటి నుండి విద్యుత్ అధికారులు ప్రైవేట్ వ్యక్తులతో పనులు చేయిస్తే చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు.

కార్మిక ఉద్యమ నేత పర్సా సత్యనారాయణకు జోహార్లు



నవతెలంగాణ-సూర్యాపేట

స్వాతంత్ర్య సమర యోధుడు, సాయుధ రైతాంగ పోరాట యోధుడు పర్సా సత్యనారాయణ అని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు.బుధవారం స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో పర్సా సత్యనారాయణ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా నెమ్మాది మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంతో పాటు తెలంగాణ సాయుధ పోరాట కాలం వరకు ప్రత్యక్షంగా పాల్గొని అనేక నిర్బంధాలు ఎదుర్కున్న ధైర్యశీలి పర్సా అని కొనియాడారు. ప్రభుత్వ ఉద్యోగం వదులుకొని కార్మికులను ఐక్యం చేసి ఉద్యమాలు నిర్మించి హక్కులు సాధించిన కార్మిక నాయకుడు పర్సా అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం.రాంబాబు, జిల్లాకమిటీ సభ్యులు ఎం.శేఖర్,ఎం శేఖర్,ప్రజాసంఘాల నాయకులు జే.నర్సింహారావు, చినవంగినర్సయ్య, వీరబోయినరవి,యాదగిరి పాల్గొన్నారు.

వానాకాలం నుండే రైతులకు ఉచిత పంట బీమా పథకం అమలు

- పథకం పై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్గొండ కలెక్టరేట్‌లోని ఉదయాదిత్య భవన్లో బుధవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఉచిత పంట బీమా పథకం పై అవగాహనా సదస్సును నిర్వహించారు. రైతులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో రైతులకు భరోసా కల్పించే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం లో భాగంగా ఈ



వానకాలం పంట నుండే రైతులకు ఉచిత పంట బీమా పథకాన్ని అమలు చేయాలని అవగాహన కల్పించారు. నల్గొండ జిల్లాలో వానాకాలంలో వరి, పత్తి, టమాట, కందులు పంటలకు... ఏసంగి లో వరి, వేరుశనగ పంటలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ ఉచిత పంట బీమా పథకం వర్తిస్తుంది. దీనికోసం రైతులు క్షేత్రస్థాయిలో వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద తాము వేసిన పంటలు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద నమోదు చేసుకున్న పంటకు మాత్రమే ఇది వర్తిస్తుంది. రైతు ఒక పంట పండించి మరో పంట నమోదు చేసుకుంటే ఇది వర్తించదని అధికారులు తెలిపారు. దురదృష్టవశాత్తు ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టం జరిగినా, అడవి జంతువుల వల్ల పంట నష్టం జరిగినా ఈ బీమా వర్తిస్తుంది.ఉచిత పంట బీమా విధి విధానాలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో అవలంబించాల్సిన విషయాలపై ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యవసాయ అధికారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ కమిషనరేట్ హైదరాబాద్ కి చెందిన డిప్యూటీ డైరెక్టర్ శేఖర్ రెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ సుధాకర్ బాబు, నల్గొండ జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, యాదాద్రి భువనగిరి జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సంగీతలక్ష్మి ట్రైనర్ సుమన్ తో పాటు ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యవసాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.



వికలాంగ పట్టభద్రుల ఓట్లు కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకే

- వికలాంగుల సంక్షేమ శాఖ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ ముత్తినేని వీరయ్య

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉన్న 12 వేల వికలాంగ పట్టభద్రుల ఓట్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకేనని వికలాంగుల సంక్షేమ శాఖ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ ముత్తినేని వీరయ్య అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో జిల్లా వికలాంగ పట్టభద్రుల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వికలాంగ పట్టభద్రులంతా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. బీఆర్ఎస్ పాలనలో వికలాంగుల ఉద్యోగాలతో పాటు ఎలాంటి బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయలేదని విమర్శించారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఓడించాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మెన్‌జూకూరి రమేష్, కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం జిల్లా అధ్యక్షుడు షేక్ లతీఫ్, వర్కింగ్ ప్రెసిడెంట్ పల్సా రవి, విహెచ్పిపిఎస్ అధ్యక్షుడు కొత్త వెంకన్న యాదవ్, సి.హెచ్ మత్స్యగిరి, వి.ముత్తయ్యతదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
గురువారం | మే 23. 2024 | www.navatelangana.com

గీత కార్మికున్ని పరామర్శించిన బూర నర్సయ్య గౌడ్



నవతెలంగాణ -చిట్యాల టౌన్

మండలంలోని ఏపూర్ గ్రామానికి చెందిన బురుగు సత్యనారాయణ అనే గీత కార్మికుడు ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుంచి కిందపడి గాయాలయ్యాయి. నాగోల్ లోని పవన్ సాయి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఆయననుబీజేపీ రాష్ట్ర నాయకుడు మాజీ ఎంపీ డా.బూర నర్సయ్య గౌడ్ పరామర్శించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ ఎండి .డా.అలెటీ శ్రీనివాస్ గౌడ్ తో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ యువమోర్చా నాయకులు ఉయ్యాల ప్రశాంత్ గౌడ్,అంతటి నరేష్ గౌడ్,భూపతి రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ - చండూరు

చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పలువురు చేనేత కార్మికులు,పద్మశాలి పెద్దలు చేనేత పరిరక్షణ సేవా సమితి (సిపిఎస్)అధ్యక్షుడు రాపోలు ప్రభాకర్, కార్యవర్గ సభ్యులు, పద్మశాలి కుల పెద్దల ఆధ్వర్యంలో తహసిల్దార్ దశరథ ను కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత త్రిఫ్ట్ ఫండ్, చేనేత మిత్ర తో పాటు ఇతర అన్ని పథకాలను కొనసాగించాలని, అదనంగా పథకాలను అమలు చేయాలని కోరారు.త్రిఫ్ట్ ఫండ్ కు సంబంధించి అవసరమైతే కాలపరిమితి మేరకు ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లించి తక్షణమే డబ్బులు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు గుర్రం బిక్షమయ్య, గౌరవ అధ్యక్షుడు పులిపాటి ప్రసన్న, ట్రస్ట్ చైర్మెన్‌కోమటి వీరేశం, రావిరాల శ్రీను, చేనేత పరిరక్షణ సేవా సమితి కార్యవర్గం,కార్మికులు కర్నాటి శ్రీనివాసులు, రాపోలు వెంకటేశం,ఎలె శ్రీను, సంగెపు శ్రీను, చెరుపల్లి కృష్ణ, రాపోలు జగదీశ్వర్, చెరుపల్లి వెంకటేశం, రావిరాల సన్నీ, రాఘవేంద్ర, చెరుపల్లి శ్రీను, బొల్ల వెంకటేశం, గానుగు వెంకటేశం, చెరుపల్లి రాజు, కర్నాటి నగేష్, గజం రాజు, రావిరాల వెంకటేశం, కోడి కృష్ణ, రాపోలు ప్రభాకర్,సుమన్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో పీఓ,ఏపీఓల బాధ్యతలు కీలకం

- **జిల్లా ఎన్నికల అధికారి ఎస్.వెంకట్రావ్**

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



జిల్లాలో శాసనమండలి గ్రాడ్యుయేట్ ఉప ఎన్నికలు -2024 నేపథ్యంలో పీఓ, ఏపీఓల బాధ్యతలు కీలకమని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్ అన్నారు.బుధవారం గ్రాడ్యుయేట్ శాసనమండలి -2024 ఉపఎన్నికల సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో పీఓ,ఏపీఓలకు ఏర్పాటు చేసిన శిక్షణా తరగతుల్లో అదనపుకలెక్టర్ సీహెచ్.ప్రియాంకతో కలిసి మాట్లాడారు.జిల్లాలో గ్రాడ్యుయేట్ శాసనమండలి ఉపఎన్నికలు తేది 27-5-2024న ఉదయం 8:00 గంటల నుండి సాయంత్రం 4: 00 గంటల వరకు జరుగుతాయన్నారు.జిల్లాలో 51,497 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉన్నారని 71 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు.పోలింగ్ కొరకు రిజర్వ్‌తో కలిపి85 మంది పీఓలు,85 మంది ఏపీఓలు, 170 మంది ఓపీఓలుగా సిబ్బందిని నియమించామన్నారు.అన్ని పోలింగ్ కేంద్రాలలో వెబ్‌కాస్టింగ్ చేస్తామని తెలిపారు.ఈ ఎన్నికలు బ్యాలెట్ పేపర్ ద్వారా జరుగుతాయని ఈ ఎన్నికలో 52 మంది పోటీ చేస్తున్నందున జంబో బ్యాలెట్ బాక్స్ ఏర్పాటు చేశామని తెలిపారు.బ్యాలెట్ పేపర్ కూడా పెద్దగా ఉన్నందున ఓటు వేసిన తర్వాత జాగ్రత్తగా మడిచి బ్యాలెట్ బాక్స్‌లో వేయాలని, అన్ని కేంద్రాలలో ముందుగానే మౌలిక వసతులు, తాగునీరు, ఎలక్ట్రిసిటీ ఏర్పాటు చేయాలని, పోలింగ్ రోజున ప్రిసైడింగ్ అధికారి, సిబ్బంది విధులు పూరించాల్సిన పత్రాలపై అవగాహన కల్పించడం,పోలింగ్‌కేంద్రాలలో ముఖ్యులు సందర్శించినప్పుడు పీఓ డైరీలో తప్పక రాయాలని సూచించారు.ఓటింగ్ కంపార్ట్మెంట్‌ని బయటకు కనపడకుండా పోలింగ్ గదిలో వెలుతురు ఉన్న చోట ఏర్పాటు చేయాలని, గ్రాడ్యుయేట్ ఓటర్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన ఏదైనా ఒక గుర్తింపు కార్డు చూపించి ఈ ఎన్నికలలో పోలింగ్ అధికారులు ఇచ్చిన పెన్నుతో మాత్రమే బ్యాలెట్‌పేపర్ పై అభ్యర్థి పేరుకి ఎదురుగా ఏర్పాటు చేసిన జోన్‌లో ప్రిఫరెన్స్ ప్రకారం సీరియల్‌గా నెంబర్లు గాని రోమన్ సంఖ్యలు వేస్తే ఓటు చెల్లుతదని అక్షరాలు , టిక్కులు,సంతకాలు రాస్తే ఆ ఓటు చెల్లదని తెలిపారు.ఓటు వేసిన తర్వాత ఓటరుకు ఎడమ చేతి మధ్య వేలుకు ఇండేలిబుల్ ఇంకుతో పోలింగ్ సిబ్బంది గుర్తుపెట్టాలన్నారు.అంధుల ఓటర్లు ఎవరైనా ఉంటే వారి వెంట వచ్చిన సహాయకులతో ఓటు వేయించాలని సూచించారు.కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఓటర్ పేసిలిటేషన్ సెంటర్ ద్వారా పోలింగ్ సిబ్బంది పోస్టల్‌బ్యాలెట్‌తో తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని తెలిపారు.అనంతరం పోలింగ్‌కేంద్రాలలో మౌలిక వసతులకల్పన,పోలింగ్ నిర్వహణ తీరు, పూరించాల్సిన పత్రాలు,తదితర అంశాలపై స్టేట్‌మాస్టర్ ట్రైనర్ రమేష్ తో అవగాహన కల్పించారు.ఈ సమావేశంలో ఎంసీసీ నోడల్ అధికారి, డీఎఫ్ఓ సతీష్‌కుమార్, మ్యాన్‌పవర్ మేనేజ్‌మెంట్ నోడల్‌అధికారి,జెడ్పీ సీఈవో అప్పారావు, డీఆర్‌డీఓ పీడీ మధుసూదన్‌రాజ్, జిల్లా రవాణా అధికారి సురేష్,జిల్లా అబ్కారిశాఖ అధికారి లక్ష్మా నాయక్,ఆర్డీఓ వేణుమాదవ్, ఎలక్షన్ సూపరింటెండెంట్ శ్రీనివాసరాజు, మాస్టర్‌ట్రైనర్స్ రమేశ్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించుకోవాలి

- **కలెక్టర్ హనుమంతు కె జండాగే**

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



ఈ నెల 27వ తేదీన వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గ ఉప ఎన్నిక పోలింగ్ రోజున పట్టభద్రులు పూర్తి అవగాహనతో తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే జెండగే బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ఓటర్లు వారు ఓటు వేసే అభ్యర్థికి ఎదురుగా బ్యాలెట్ పేపర్‌తో పాటు ఎన్నికల సంఘం ద్వారా సరఫరా చేయబడిన వాయిలెట్ స్కెచ్‌పెన్‌ను మాత్రమే ఉపయోగించాలనీ, ఓటరు ఓటు వేసేందుకు ఎంచుకున్న అభ్యర్థికి ఎదురుగా 1, లేదా 2, లేదా 3, 4 ప్రాధాన్యత క్రమంలో మాత్రమే అంకెల రూపంలో పేర్కొనాలనీ, మొదటి ప్రాధాన్యత ఓటు కింద 1వ అంకెను, ఒక అభ్యర్థికి ఎదురుగా ఉన్న స్థలంలో మాత్రమే మార్కు చేయవలసి ఉంటుందనీ, ఎంతమంది అభ్యర్థులు పోటీలో ఉన్నప్పటికీ, బ్యాలెట్ పేపర్‌లో పోటీలో ఉన్న అభ్యర్థుల పేర్లకు ఎదురుగా 1,2,3, వంటి అంకెల రూపంలో మాత్రమే ప్రాధాన్యత క్రమంలో ఓటు వేయాలనారు. బ్యాలెట్ పేపర్‌పై ఇద్దరు అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు 1వ సంఖ్య ఇవ్వకూడదన్నారు. బ్యాలెట్ పేపర్‌పై సంతకం చేయడం, లేదా ఇనిషియల్ వేయటం, పేరు, అక్షరాలు రాయకూడదని తెలిపారు. బ్యాలెట్ పేపర్‌పై పదాల రూపంలో వన్, టూ, త్రీ అని రాయకూడదని తెలిపారు. ఒకే అభ్యర్థికి రెండు ప్రాధాన్యతలు ఇవ్వకూడదు. ఉదాహరణకు ఒకే అభ్యర్థికి 1, 2 సంఖ్యలు వేయకూడదన్నారు. బ్యాలెట్ పేపర్‌పై అభ్యర్థికి కేటాయించిన స్థలంలో మాత్రమే అంకెలు వేయాలన్నారు. అనుమానాస్పదంగా ఇద్దరు వ్యక్తులకు వర్తించేలా నంబర్ మార్కు చేయకూడదనారు. విషయాలను దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్సీ ఎలక్షన్‌లో తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

- **మొదటి విడత శిక్షణ కార్యక్రమం పూర్తి**
- **ఎన్నికల రిటర్నింగ్ అధికారి హరిచందన దాసరి**

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్



వరంగల్,ఖమ్మం, నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల రిటర్నింగ్ అధికారి, నల్గొండ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ కు తెలిపారు.బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ హైదరాబాద్ నుండి వరంగల్, ఖమ్మం, నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల ఏర్పాట్లపై నల్గొండ జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన తోపాటు, ఉప ఎన్నికలు జరిగే 12 జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ ఆదనపు కలెక్టర్లు,ఏ ఆర్‌ఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. శాసనమండలి పట్టభద్రుల ఉపఎన్నికకు సంబంధించి చేసిన ఏర్పాట్లపై సీఈవో అడిగగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నిక పరిధిలో 600 పోలింగ్ కేంద్రాలు, మరో 5 ఆక్సిలరి పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, అన్ని పోలింగ్ కేంద్రాలలో అవసరమైన కనీస సౌకర్యాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. 5 లక్షల బ్యాలెట్ పేపర్లు రాష్ట్రస్థాయి నుండి వచ్చాయని, వాటన్నిటిని సంబంధిత జిల్లాలకు పంపించామని, పోలింగ్ కు అవసరమైన బ్యాలెట్ బాక్సులు సైతం సిద్ధంగా ఉన్నాయని, ఎలాంటి ఇబ్బంది లేదని తెలిపారు. వీరందరికీ మొదటి విడత శిక్షణ కార్యక్రమాలను సైతం పూర్తి చేసినట్లు వివరించారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు నల్గొండ జిల్లా కేంద్రంలోనే ఏర్పాటు చేస్తున్నామని, 96 టేబుల్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ శాసన మండలి పట్టభద్రుల ఉప ఎన్నికను ఆషామాసిగా తీసుకోవద్దని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే ఉద్యోగులకు ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలపై సూచనలు....

నల్గొండ జిల్లా కలెక్టర్ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన జిల్లాల అదనపు కలెక్టర్లు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో ఎం ఎల్ సి ఎన్నికల పై సూచనలు చేశారు. ముఖ్యంగా పోలింగ్ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్స్ లను రిసెప్షన్ కేంద్రానికి తీసుకురావడంలో పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన టార్పాలిన్లతో క్లోస్డ్ కంటైనర్ వాహనాలలో తేవాలని సూచించారు. ఈనెల 24న ఇతర పోలింగ్ సిబ్బంది మెటీరియల్ వస్తుందని దానిని తీసుకోవాలని,తక్షణమే పోలింగ్ సిబ్బంది ఉత్తర్వులను పంపించాలని, ఈ నెల 24న పోలింగ్ సిబ్బంది రండమైజేషన్ నిర్వహించడం జరుగుతుందని ఆమె వెల్లడించారు. జిల్లా ఎస్పీ చందన దీప్తి ,రెవెన్యూ అదనపు కలెక్టర్ జె శ్రీనివాస్ నల్గొండ, మిర్యాలగూడ ఆర్డీవోలు, ఏఆర్వోలు రవికుమార్, శ్రీనివాసరావు, స్పెషల్ కలెక్టర్ నటరాజ్ తదితరులు జిల్లా నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరుకాగా, రాష్ట్రస్థాయి నుండి ఆదనపు సీఈవోలు సర్ఫరాజ్, లోకేష్ కుమార్, డిప్యూటీ సిఈవో ఎల్. సత్యవాణి తదితరులు హాజరయ్యారు.

వ్యవసాయ కూలీలు, కౌలు రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

- **వ్యకాస మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండెంపల్లి సరోజ**

నవతెలంగాణ- నల్లగొండ టౌన్



గత ఎన్నికల్లో గ్రామీణ ప్రాంత భూమిలేని వ్యవసాయ కార్మికులకు, కౌలు రైతులకు రూ 12000, మహిళలకు రూ 2500 , ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్న ఆరు గ్యారెంటీల హామీలలో ఉన్న ముఖ్యమైన వాటిని వెంటనే అమలుకు చర్యలు చేపట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండెంపల్లి సరోజ డిమాండ్ చేశారు. బుధవారం నల్లగొండ మండలం జి చెన్నారం లో జరుగుతున్న ఉపాధి హామీ కూలీలను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ తెల్ల రేషన్ కార్డులు, పెండింగ్ లో ఉన్న ఉపాధి కూలీల బకాయిల విడుదలకు తక్షణమే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్భాటంగా గ్రామీణ ప్రాంత పేదలకు ప్రకటించిన హామీల గురించి నేటి వరకు మాట్లాడకపోవడం ప్రభుత్వ దాటవేత చర్యలకు నిదర్శనం అన్నారు. పనిచేసే చోట కూలీలకు సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నల్లగొండ మండల అధ్యక్షులు కట్ట అంజయ్య, మహిళా కూలీల జిల్లా కమిటీ సభ్యురాలు శోభ,బూరుగు బిక్షం, యాదమ్మ మేడగొని మారయ్య, మారగోని అంజయ్య, సరిత తదితరులు పాల్గొన్నారు.

భర్త ఇంటిముందు భార్య నిరసన



- **తనని భర్త చంపే ప్రయత్నం చేస్తున్నాడంటూ భార్య ఆరోపణ**

నవతెలంగాణ-రాజపేట

ఓ మహిళ తన భర్త తనపై బెదిరింపులకు పాల్పడుతున్నాడని, హత్యాయత్నం చేస్తున్నాడని ఆరోపిస్తూ భర్త ఇంటిముందు నిరసన తెలిపిన ఘటన బుధవారం మండలంలోని బూరుగుపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రేకులపల్లి పద్మారెడ్డి రెండవ కుమారుడు రేకులపల్లి మహిపాల్ రెడ్డి చిన్నం భాను అనే బీసీ కులానికి చెందిన మహిళను మూడు సంవత్సరాల క్రితం ప్రేమించి సింహాచలం ఆలయంలో పెళ్లి చేసుకున్నాడు. తన దగ్గర ఉన్న రూ.70 లక్షలు, 22 తులాల బంగారు గొలుసు భర్త మహిపాల్ రెడ్డికి ఇచ్చినట్లు భాను తెలిపింది. మోత్కూర్‌లో ప్లాటు తన భర్త మహిపాల్ రెడ్డి అమ్ముకున్నాడని, సంసారానికి పనికిరానని అంటున్నాడన్నారు. సంసారం చేస్తామని చెప్పినా పెద్ద మనుషుల సమక్షంలో 2022వ సంవత్సరంలో ఒప్పంద కాగితం తన భర్త రాసి ఇచ్చాడని తెలిపింది. అప్పటినుండి ఇప్పటివరకు ఇంటికి రావడం లేదని ఎక్కడున్నాడో సమాచారం తెలియదని తన ఫోన్ పనిచేయడం లేదని భాను తెలిపింది. అత్తగారి గ్రామమైన బూరుగుపల్లి గ్రామనికి ఏప్రిల్ నెలలో వచ్చానని, ఆ సమయంలో తనపై రౌడీలతో అత్యాయత్నానికి పాల్పడినట్టు ఆరోపించింది. బూరుగుపల్లి గ్రామస్తుల సహకారంతో ప్రాణాపాయం నుండి తప్పించుకొని మరుసటి రోజు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపింది. తనకు ఇప్పటివరకు ఎలాంటి న్యాయం జరిగే లేదని ఆమె ఆరోపించింది. తనకు న్యాయం జరిగేంత వరకు నిరసన దీక్ష చేస్తానని ఆమె తెలిపింది. తన భర్త మహిపాల్ రెడ్డితో కలసి సంసారం చేసేలా పోలీసులు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె కోరింది.



ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని ఎంఎస్ గార్డెన్స్ లో బుధవారం 1983-84 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్య నేర్పిన గురువులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఆటపాటలతో సందడిచేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్.డి.ఇస్మాయిల్, కొయ్యడ స్వామిగౌడ్, ఉడుగు వెంకటేశ్‌గౌడ్, వీరమల్ల శ్రీమన్నారాయణ, పోలోజు భాస్కరాచారి, పాశం రఘుపతి, ఎస్‌కె.జానీపాషా, రాజపేట అశోక్‌గౌడ్, బొబ్బిళ్ల ధనేశ్, ఉస్మాన్, జగదీశ్, మహాలక్ష్మీ జయమ్మ, మణెమ్మ, సంధ్యరాణి, పద్మ, పద్మజ, జ్యోతి, శోభారాణి పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతుక రాకేశ్‌రెడ్డిని గెలిపించాలి

నవతెలంగాణ-తుంగతుర్తి



ప్రశ్నించేగొంతుక, ఉన్నత విద్యావంతుడు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరికిశోర్‌కుమార్ కోరారు.బుధవారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని స్థానిక బీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్సీ ఎన్నికల రాష్ట్ర పరిశీలకులు గోలి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి మాట్లాడారు.పట్టభద్రులు ఎన్నికల్లో కాంగ్రెస్,బీజేపీ అభ్యర్థులను ఓడించాలని కోరారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన తప్పులను మరోసారి జరగకుండా సరి చేసుకోవాలన్నారు.మార్పు కావాలని రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరుకున్నా ప్రజలు... ఐదునెలల వ్యవధిలోనే మళ్లీ మార్పు కోరుతున్నారని తెలిపారు.దేశంలో, ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కెసిఆర్ నాయకత్వంలో ఉద్యోగులకు అత్యధిక జీతాలు ఇవ్వడం జరిగిందన్నారు.మెగా డీఎస్సీ వేస్తానన్న రేవంత్‌రెడ్డి వేయకుండా నిరుద్యోగులను మోసం చేస్తున్నారని అలాంటి ప్రభుత్వానికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు ద్వారా నిరుద్యోగులు,పట్టభద్రులు తగిన గుణపాఠం చెప్పాలన్నారు.పదేండ్ల పాటు రైతులకు ఇబ్బంది లేకుండా కేసీఆర్ పాలన కొనసాగిందన్నారు. రైతులు పండించిన అన్ని పంటలను కొనుగోలు చేసి బోనస్ ఇస్తానని చెప్పి ఇప్పుడు సన్న వడ్లకే ఇస్తానని అంటున్నాడని, ఆయన వైఖర్ని ప్రజలు గమనించాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు తాటికొండ సీతయ్య,వైస్ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలంయాదవ్,జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్,తునికి సాయిలు,దొంగరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లకు వాహనాల కొరత

నవతెలంగాణ-ఆలేరుటౌన్

అకాల వర్షాలతో ధాన్యం కొనుగోలు సకాలం జరగకపోవడంతో మండలంలోని రైతులు గగ్గోలు పెడుతున్నారు. ఆలేరు మండలంలోని రైతులు పండించిన దాన్యం కొనుగోళ్లకు వాహనాల కొరత ఉండడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మండలంలోని రాఘవపురం, గోలనుకొండ, కొలనుపాక, శారాజి పేట ధాన్యం కొనుగోలు సెంటర్ల వద్ద ధాన్యం కొనుగోలు జరగాల్సి ఉంది. లారీల కొరత కారణంగా మండలంలో ధాన్యం కొనుగోలు ఇంకా పూర్తి కాలేదు. పిఎసిఎస్ ద్వారా ఆలేరు, యాదగిరిగుట్ట మండల చెందిన రైతుల వద్ద నుండి ధాన్యం సేకరించి మల్లికార్జున మిల్లుకి తరలించారు. ఇప్పటివరకు మల్లికార్జున రైస్ మిల్లులో ఆలేరు మండలానికి చెందిన రైతుల ధాన్యం 1 లక్ష 40 వేల బస్తాలు దిగుమతి చేసుకున్నారు. వీటితోపాటు యాదగిరిగుట్ట మండలానికి చెందిన దాన్యం సైతం దిగుమతి జరిగింది. ఈ కారణంగా రాజపేట మండలములో కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులో స్థలం లేని కారణంగా జనగామ, వరంగల్ జిల్లాల లోని రైస్ మిల్లులకు తరలించాల్సి వస్తుంది. ఆలేరు మండల వ్యాప్తంగా దాదాపు ఇంకా 8 వేల బస్తాల వరకు ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంది. లారీలు అందుబాటులోకి వచ్చినట్లయితే ఒక వారం రోజుల లోపే ధాన్యం కొనుగోలు పూర్తవుతుందని ఆలేరు పిఎసిఎస్ సీఈవో ఇందూరు వెంకటరెడ్డి తెలిపారు. పట్టణంలో ఒకే రైస్ మిల్లు ఉండడంతో యాదగిరిగుట్ట మోటకొండూరు ఆలేరు రాజాపేట మండలాల చెందిన ధాన్యం సేకరించాల్సి వస్తుంది. కారణంగా దిగుమతికి ఇబ్బంది అవుతుందని అధికారులు చెబుతున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే దాన్యాగరంగా పేరుగాంచిన మహాలక్ష్మి రైస్ మిల్ దాదాపు 6 ఏండ్లుగా 2016-17 సంవత్సరం మధ్యకాలంలో మూతపడడంతో అటు అధికారులకు, ఇటు రైతులకు తిప్పలు తప్పడం లేదు.

సిద్దిపేట డిపో మరో నూతన బస్ సర్వీస్ ప్రారంభం

నవతెలంగాణ-రాజాపేట



సిద్దిపేట, జనగామ, యాదాద్రి భువనగిరి, మేడ్చల్ నాలుగు జిల్లాలను కలుపుతూ సిద్దిపేట డిపో ఆధ్వర్యంలో మరొక నూతన బస్ సర్వీస్‌కు బుధవారం శ్రీకారం చుట్టారు. సిద్దిపేట డిపో అధికారులు. గతంలో సిద్దిపేట వయా కొమురవెల్లి రాంసాగర్ రాజాపేట యాదగిరిగుట్ట బస్ సర్వీస్‌ను ఆదరించినందుకు బస్ సక్సెస్ ఫుల్‌గా నడుస్తున్నందుకు వివిధ గ్రామాల ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మధ్యాహ్నం 2:30 నిమిషాలకు సిద్దిపేట డిపో నుంచి బయలుదేరి వయా కొమురవెల్లి, రాంసాగర్, కడవేర్గు, పెద్ద రాజాపేట్ నాగపూరి, శభాష్ గూడెం, సాల్వపూరం, సింగారం, జాల, పాముకుంట, రాజాపేట్‌కు సాయంత్రం 3:30-4:00 వరకు చేరుకుంటుందని, రాజాపేట నుంచి బయలుదేరి నరసాపురం, గంధమాల, జగదేవ్ పూర్, ఇటిక్యాల ఎర్రవల్లి దావరకుంట కర్కపట్ల లక్ష్మాపూర్ మూడు చింతలపల్లి, ముద్దమర్రి కీసర, కుషాయిగూడ ఈసీఐఎల్ హౌసింగ్ బోర్డు కాలనీ లాలాపేట్ తార్నాక మెట్టుగూడ సికింద్రాబాద్ స్టేషన్‌కు 6:00 గంటల వరకు చేరుకుంటుందన్నారు. తిరిగి యథావిధి రూట్లలో జయదేవ్ పూర్ గంధమల రాజాపేట కు రాత్రి 7:30 నుండి 8:00 వరకు చేరుకుంటుందని తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలు ప్రయాణికులు ఇట్టి బస్సును సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు ప్రజలు జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఇటీవల కురిసిన వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సీపీఐ జిల్లా కమిటీ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం సీపీఐ కార్యాలయంలో మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐకెపి సెంటర్ల దగ్గర లేటుగా కొనుగోలు చేస్తుండడం వల్ల ఈదురుగాలతో అకాల వర్షాలతో రైతులను ఇబ్బంది పెడుతున్న పరిస్థితి ఉందని చెప్పారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నిర్ణయం తీసుకొని ఐకెపి సెంటర్ దగ్గర ఉన్న వడ్ల కొనుగోలను వేగవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి తెడ్డు ఆంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పరశురాములు, మహిళా సమస్య నాయకురాలు మాటూరి జానమ్మ, టౌన్ కార్యదర్శి శ్రీనివాస్ రావు, కమిటీ సభ్యులు లక్ష్మి ,బొడ్డు ఆంజనేయులు ,జాంగిరిబి ,సామి, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

46, 317 జీవోల కారణంగా నష్టపోయిన వారికి న్యాయం చేస్తా

నవతెలంగాణ-తిరుమలగిరి



తనను ఎమ్మెల్సీగా అవకాశం ఇస్తే 46,317 జీవన కారణంగా నష్టపోయిన వారికి న్యాయం చేస్తానని బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం తిరుమలగిరి మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో తుంగతుర్తి నియోజకవర్గం ఇన్‌చార్జి కడియం రామచంద్రయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. తనకు ఒక్కసారి అవకాశం కల్పిస్తే నియోజకవర్గాల ప్రాంతాల అభివృద్ధికి, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. తెలంగాణలో కచ్చితంగా 12 ఎంపీ సీట్లు గెలవబోతున్నామన్నారు. అబద్ధాల హామీలు ఇచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, సంక్షేమ మౌలికవసతుల కల్పనలో కాంగ్రెస్ కుంటుపడిందన్నారు.బీఆర్ఎస్ పార్టీకి రాష్ట్రంలో మనుగడ లేదన్నారు.బీఆర్ఎస్ ,కాంగ్రెస్ మ్మెల్సీ అభ్యర్థులు నిలకడ లేని పార్టీ అభ్యర్థులని, వారిని ప్రజలు నమ్మే ప్రసక్తి లేదన్నారు. రైతుల ధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇస్తామని చెప్పి, ఇప్పుడు సన్నవడ్లకు మాత్రమే ఇస్తామని చెప్పడమంటే వారిని మోసం చేసినట్టు కాదా అని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి పట్టభద్రులకు మోసపూరిత వాగ్దానాలు చేసి గెలిచి, ఎమ్మెల్యే స్థానం కోసం పట్టభద్రులను గౌరవించకుండా అవమానపరిచారని, ఆ పార్టీ అభ్యర్థికి ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు. ఈ రెండు పార్టీలు విద్యార్థుల యొక్క ఎస్సీ ఎస్టీ బీసీ స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ గురించి పట్టించుకోవడం లేదన్నారు. మేడిగడ్డ, ఫోన్‌టాపింగ్, ధరణి,నిరుద్యోగుల జాబ్ క్యాలెండర్, 46 జీవో రద్దు వీటిపై హడావిడి చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం వీటి గురించి ప్రస్తావించే ఊసే లేదన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మెడబోయిన యాదగిరి, వేల్పుల బంగారాజు, ఇమ్మడి వెంకటేశ్వర్లు, హనుమంతు, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.